




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
జిల్లాల అనుబంధం








సంపుటి - 04 సంచిక - 236 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 23 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-


## బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఈటల



**హైదరాబాద్ అక్షర విజేత,**
బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ 131వ డివిజన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఆయన మాట్లాడుతూ..ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి. ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిన దేశం భారత్. ఈ భూమి మీద ఎక్కడ ఉన్నా నేను భారతీయుణ్ణి అని గల్లా ఎగరవేసుకుని చెప్పే స్థాయికి భారతదేశ కీర్తి ఎదిగింది. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి వాటిని తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తాను.స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా విద్య వైద్య సమస్యలున్నాయి ఎంతోమందికి ఉండడానికి ఇల్లు లేవు. మోదీ గారు వచ్చిన తర్వాత 2లో

## ప్రతి సింగరేణి కార్మికుడికి
# లక్ష 90 వేల దసరా బోనస్

### - రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ అక్షర విజేత,**
రాష్ట్రంలోని ప్రతి సింగరేణి కార్మికుడికి లక్ష 90 వేల దసరా బోనస్ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి సంస్థకు బోనస్ ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన తీసుకోని రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం పూర్తిగా సింగరేణి కార్మికుల మీద పరిశీలన చేసిన అనంతరం దసరా బోనస్ ప్రకటించడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో సింగరేణి కార్మికులు సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సింగరేణి కార్మికుల ఉద్యమ పోరాటంలో నూతన రాష్ట్రంబీ కోసం నిలిచారు. ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క, బెల్లంపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి, పార్టీ ప్రజా ప్రతినిధులు మంత్రులు, నాయకులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను
# ఆకస్మిక తనిఖీ




- వరంగల్ జిల్లా కలెక్టర్

**వరంగల్ అక్షర విజేత,** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోనిమహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాన్ని, గిర్నిబావి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ.సందర్భంగావసతి గృహాల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్సుల లోని ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించేందుకు వార్డెన్లు ప్రిన్సిపల్స్ లకు తగు సూచనలు చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసం నడవడిక, తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.ప్రతి సోమవారం నర్సంపేట వైద్య ఆసుపత్రి డాక్టర్స్ తో వైద్య పరీక్షలు చేయంచాలని సంబంధిత హాస్టల్ వార్డెన్లు ఆదేశించారు.కలెక్టర్ వెంట సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు

## స్వయంకృషితో ఎదిగిన
# నటుడు మెగాస్టార్ చిరంజీవి

### - హర్యానా గవర్నర్ బండారి దత్తాత్రేయ




2

## అమీన్‌పూర్‌లో హైడ్రా
# కూల్చివేతలు షురూ

- 23 ఇండ్లు నేలమట్టం
- ఇండ్లను ఖాళీ చేయించడంతో స్థానికుల కన్నీరుమున్నీరు
- కిష్టారెడ్డిపేటలో మూడు భవనాలు
- పటేల్‌గూడలో 30 ఇండ్లు గుర్తించిన అధికారులు
- భారీగా పోలీసుల మోహరింపు





**అక్షర విజేత పటాన్చెరువు**
హైడ్రా కూల్చివేతలు మరోసారి షురూ అయ్యాయి. జిల్లాలోని అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పనిచెప్పింది. సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్ పురపాలక పరిధి పటేల్‌గూడ గ్రామానికి చెందిన 12వ నెంబరు ప్రభుత్వ సర్వే నెంబర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు ఆదివారం కూల్చివేశారు. దీనిపై గత మూడు రోజులుగా నోటీసులు జారీ చేశారు. 14 విల్లాలను తొలగించే కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటికే ఇళ్లలో నివాసమున్న కుటుంబ సభ్యులను రెవెన్యూ, పురపాలక, పోలీసు శాఖల అధికారులు ఖాళీ చేయించారు. అనంతరం కూల్చివేశారు. ఇళ్లను ఖాళీ చేయించడంతో కొందరు స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు కిష్టారెడ్డిపేట గ్రామ పరిధి 164 సర్వే నంబర్‌లో 3 బహుళ అంతస్తుల భవనాల కూల్చివేత పనులు సాగుతున్నాయి. కూల్చివేతల నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కిష్టారెడ్డిపేటలోని సర్వేనంబర్ 164లో 3 భవనాలు కూల్చేయగా, వాణిజ్యపరంగా వినియోగిస్తున్న ఐదంతస్తుల భవనాన్ని కూల్చేశారు.కిష్టారెడ్డి పేటలో మూడు భవనాలు కూల్చివేయగా




### - ఆగని రేషన్ బియ్యం రీ సైకిల్ అక్రమ దందా

**గద్వాల అక్షర విజేత,**
గద్వాల జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లాలో రేషన్ దందాలో సూత్రధారిగా చక్రం తిప్పుతున్న ఆ బడా వ్యాపారి రేషన్ డీలర్లే పాత్ర దారులు నెల వారీగా డీలర్ల అకౌంట్లలోకి అక్రమ రేషన్ దందా డబ్బులు చోద్యం చూస్తున్న అధికారులు నెలకు కోట్లలో అక్రమార్కుల సంపాదన

# బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఈటల





కొన్ని రంగాల్లో గణనీయమైన మార్పు వచ్చింది.రాష్ట్రప్రభుత్వాలు ఈ బస్తీలను బాగుచేయాలి. కొత్త నగరాలను అభివృద్ధి చేస్తామని చెప్తున్నారు కానీ ఇప్పటికే ఉన్న బస్తీలో ఉన్న ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు. వాంబే ఇళ్లలో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. విశ్వకర్మలాంటి అనేక రకాల స్కీములను దేశంలో తీసుకువచ్చి పేదరికం పోగొట్టే ప్రయత్నం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నారు. తెలంగాణలో బ్యాంక్ రుణాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాము.బిజెపి అధికారంలోకి వస్తే ఇలాంటి అనేక కార్యక్రమాలు పేదలకు చేసే అవకాశం ఉంటుంది.. కాబట్టి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నాను. ప్రతి ఇంటి నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బిజెపిలో చేరాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గిరివర్ధన్ జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్ర రెడ్డి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట కుమార్ , సీనియర్ నాయకులు వాసు గారు, 131 డివిజన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ చారి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషితో ఎదిగిన నటుడు మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్ అక్షర విజేత,

మెగాస్టార్ చిరంజీవి కీ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" లో చోటు దక్కించుకోవడం తెలుగు వారందరికీ గర్వకారణం అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు..చిరంజీవి స్వయం కృషితో ఉన్నత శిఖరాలను చేరి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని, తన నటనతో తెలుగు రాష్ట్రాల్లోనేగాక ప్రపంచవ్యాప్తంగా ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారని, హర్యాన గవర్నర్ బండారి దత్తాత్రేయ ఈ సందర్భంగా కొనియాడారు..స్వయంకృషితో అత్యున్నత శిఖరాలను చేరుకున్న చిరంజీవి మరిన్ని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని,చిరంజీవి ని,యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఈ సందర్బంగా వారికి తన అభినందనలు తెలియజే స్తున్నట్లు గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు.

## నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల స్వచ్ఛత హీ సేవ



అక్షర విజేత, నందిపేట్

నందిపేట్ మండలం సిహెచ్ కొండూరు గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, నందిపేట జాతీయ సేవా పథకం విద్యార్థులు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగంగా ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనార్థాలు, ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల , ప్లాస్టిక్ కాల్చడం వల్ల వచ్చే వ్యాధులను గురించి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించారు. ఆదివారం ఆరవ రోజు లో భాగంగా గ్రామంలో 115 కిలోల ప్లాస్టిక్ అనర్థాన్ని సేకరించారు. గ్రామంలోని ఉమ్మెడ బ్రిడ్జ్, ఉమామహేశ్వర దేవాలయం, గోదావరి నదిలో నిమజ్జనం తర్వాత ఉన్న ప్లాస్టిక్ చెత్తను తొలగించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్, చైర్మన్ ఎస్. రాజ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవీందర్ రెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలు షురూ

పటేల్‌గూడలో 30 అక్రమ నిర్మాణాలను కూల్చివేశాం. సర్వేనంబర్ 12/2, 12/3లోని 25 నిర్మాణాలను కూల్చివేశామని అని హైడ్రా అధికారులు వెల్లడించారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో కూల్చివేసినట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం బిల్డర్ నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశామని అన్నారు. కిష్టారెడ్డిపేటలో ఒక ఎకరా, పటేల్ గూడాలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కూల్చివేతల సమయంలో స్థానికులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కూల్చివేతలు కొనసాగుతున్న ప్రదేశానికి 500 మీటర్ల దూరంలో పోలీసులు అందరినీ ఆపేశారు. కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో హైడ్రా అధికారులు, పోలీసులు భారీగా మోహరించారు.

**పెద్దలకు ఒకలా.. పేదలకు మరోలా..**

పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన సామాన్లు కూడా బయటకు తీసుకోకుండా.. ఏ మాత్రం సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.



## ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కులు పునరుద్ధరించాలి

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్**

సూర్యాపేట అక్షర విజేత,

సూర్యాపేటలో ఐటి హబ్ ఇండస్ట్రియల్ పార్కులు పునరుద్ధరించాలి సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ లిఅధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కులు తిరిగి పునరుద్ధరించాలని ఆయన అన్నారు. జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. ఐటీ హాబ్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఐటి హబ్ ను ఎన్నికలకు ముందు లాంచనంగా ప్రారంభించింది ఎన్నికలలో ప్రభుత్వం మారడంతో నూతన ప్రభుత్వానికి ప్రాధమ్యాలు మారిపోవడంతో ఐటి హబ్ పూర్తిగా గాలికి వదిలేసినట్లయింది. నిజానికి ఐటీ హబ్ ఏర్పాటు చేయడానికి రెండేళ్ల కృషి ఉంది అందులో యూఎస్ లో ఉన్న అనేక కంపెనీలను సూర్యాపేటలో పెట్టడానికి ఒప్పించడం వాటిలో దాదాపు దాదాపు10 కంపెనీలు ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం అంగీకరించడం తో ఐటీ హబ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సెంటీఫోర్స్ సంస్థ నిర్వాహకులు రజనీకాంతు సంఘాని ఐటీ హబ్ కోసం తీవ్రంగా ప్రయత్నించి ఓ మేరకు విజయం సూర్యాపేట సమీపంలో ఉన్న బాల్యంలో గ్రామానికి చెందిన రజనీకాంత్ సూర్యాపేటకు తన వంతుగా ఏదైనా ఒక నిర్మాణాత్మక కార్యక్రమంనీ సాధించాలని ఐటి హబ్ ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వం మారడంతో విస్మయానికి గురి అయ్యారు ఇటీవల అమెరికా టూర్ లో రజనీకాంత్ సూర్యాపేటలో ఐటి హబ్ తిరిగి ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కూడా విన్నవించుకున్నాడు. తిరిగి ముఖ్యమంత్రి గారు కూడా త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కావున దాన్ని తిరిగి పునర్ ప్రారంభించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో ఆ కోరిక నెరవేరాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కోసంపెట్టడం పెట్టుబడి పెట్టడానికికలెక్టరేధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ యాప్ ను తీసేశారు. అలా తీయడం వల్ల సర్టిపై కాపీలు ఆన్లైన్లో రావట్లేదు. అవి బ్యాంకు లోన్ గాని వ్యక్తిగత పనులకు గాని అవసరం ఉంటది.




ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. పది వేలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ద్వారా గతంలో ఇంటి నెంబర్ ఇచ్చి అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో రిజిస్ట్రేషన్లు కాక యజమానులు ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. అన్నారు. అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక వస్తువులు లేక నిత్యం కార్యాలయం పనుల మీద వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు. జిల్లా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం కృష్ణానగర్లో గతంలోనే 8 గుంటల స్థలాన్ని గుర్తించారని ,భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అన్ని మౌలిక వస్తువులు కల్పించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ గౌరవ సలదారుడు మండాది గోపాల్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయులు గజిటెడ్ హెచ్ఎం విశ్వనాథం

**- విశ్వనాథం మృతి విద్యార్థి-ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంఈఓ నీలకంఠం**

అక్షరవిజేత, పాపన్నపేట

టేక్మాల్ మండలం కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్ల విశ్వనాథం మరణం పట్ల మండల విద్యాధికారి నీలకంఠం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హెచ్ఎం విశ్వనాథం సహృదయులు, ఆదర్శప్రాయులని ఆయన మరణం విద్యార్థుల, ఉపాధ్యాయుల లోకానికి తీరని లోటని ఎంఈఓ నీలకంఠం పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఎదిగి, ఉపాధ్యాయ లోకానికి ప్రధానోపాధ్యాయులకు ఆదర్శవంతంగా ఉంటూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దారన్నారు. ఎంఈఓ కార్యాలయం నుండి వచ్చే ప్రతి సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ పాఠశాలలో అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యాభివృద్ధికి సంబంధించి అన్ని కార్యక్రమాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ విస్తృత సేవలను విశ్వనాథం అందించారని కొనియాడారు. ఈ నెలలోనే ఉద్యోగ విరమణ చేయాల్సిన విశ్వనాథం మరణించడం తనను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ చేయాల్సిన విశ్వనాథం జీవిత విరమణ చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. విశ్వనాథం మరణం పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్ల విశ్వనాథం మరణం పట్ల ఎలకుర్తి జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం అమరేందర్ రెడ్డి సంతాపాన్ని,సానుభూతిని వ్యక్తం చేశారు. విశ్వనాథ మరణం పట్ల పాపన్నపేట మండల మాజీ ఎంఈఓ బి మోహన్ రాజు, ఎంఐఎస్ పి శ్రీకాంత్, ఎంఆర్ సి సిబ్బంది స్వామి, ఉపాధ్యాయులు కె సంగమేశ్వర్ తదితరులు సంతాపం వ్యక్తం



చేశారు.

# టూ టౌన్ ప్రాంతంలో ఘనంగా ప్రారంభమైన శాఖా మహాసభల పర్వం

**- రానున్న 4 నెలల పాటు మండల స్థాయి నుంచి ఆల్ ఇండియా పార్టీ స్థాయి వరకు మహాసభలు**

**- ఏచూరి స్ఫూర్తిని ముందుకు తీసుకొని వెళ్ళడమే ఆయనకు ఇచ్చే నివాళి - నున్నా నాగేశ్వరరావు**





**అక్షర విజేత ఖమ్మం :-**
ప్రజా ఉద్యమాలను మరింతగా పదును పెట్టడానికి రానున్న 4 నెలల పాటు శాఖ స్థానం నుంచి పార్టీ ఆల్ ఇండియా స్థాయి వరకు వరుసగా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 57 వ డివిజన్ పరిధిలోని రమణగుట్టపై పార్టీ మూడు శాఖ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. న్ కుమారి, జి బిక్షం అధ్యక్షతన జరిగిన ప్రారంభసభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన పార్టీ నిర్మాణ కార్యక్రమాలపై చర్చించి, మరింతగా చురుకైన కార్యకర్తలకు తర్ఫీదు ఇవ్వడానికి ఈ మహాసభలు వేదికగా తయారు అవుతాయి అని తెలిపారు. రాష్ట్ర, జాతీయ మహాసభలో రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ప్రజా పోరాటాలకు రూపకల్పన చేయడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. అక్టోబర్, నవంబర్ నెలలో మండల స్థాయి మహాసభలు జరుగుతాయని, డిసెంబర్ లో పార్టీ ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరిలో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి టౌన్ లో జరుగుతాయని, ఏప్రియల్ లో తమిళనాడు మదురై నగరంలో ఆల్ ఇండియా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రాజకీయాలను బిజెపి పార్టీ పూర్తి స్థాయిలో కలుషితం చేసింది అని, ఈ నేపథ్యంలో దేశ రాజకీయాలను బిజెపి కు వ్యతిరేకంగా ఒక తాటిపై తేవడానికి ఒక ప్లాన్ ను ఆల్ ఇండియా మహాసభలో రూపొందించడం జరుగుతుంది అని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ ఆల్ ఇండియా సెక్రటరీ సీతారాం ఏచూరి ఆశయాలను మరింతగా ముందుకు తీసుకొని వెళ్ళడానికి పార్టీ శ్రేణులు కృష్ణ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు గోపి సత్యం, భిభి, పి శాంతయ్య, పావని, విజయ, సీతారాములు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు..

## కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ అన్న పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రెబ్బెన మండల కేంద్రంలో జన హృదయనేత పెద్దలు కొక్కిరాల విశ్వ ప్రసాద్ అన్న పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు ఎల్లపుడూ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎంతో మంది నాయకులను తయారుచేసి తను ఏ పదవి ఆశించకుండా నిశ్వర్ధ సేవ చేస్తున్న నాయకులు మన ప్రసదన్న అని కాంగ్రెస్ నేతలు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీలు దుర్గం సోమయ్య వెముర్ల సంతోష్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచులు చెన్న సోమశేఖర్ మనెం కార్తీక్,మోడెం చిరంజీవి గౌడ్ గాజుల రవీందర్ కేసారి కిషన్ గౌడ్ సురేందర్ రాజు గోగర్ల రాజేష్ అవిడపు గోపి దుర్గం అన్నాజి సొండ్లే సంతోష్ ఇంగు సాయి చెన్న సాయి రత్నం ఆనంద్ రావు,జహీర్ బాబా,నాసిర్ ఉస్మానీ, బోడిగెల ఉమేష్ గౌడ్ ఇగురపు రమేష్,సతీష్ జైస్వాల్ సంజీవ్ జైశ్వాల్ సునాని రాజ్ కుమార్ బోర్ లాల్ హలీం బాబా భయ్ దుర్గం నందు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టి మాజి నగర అధ్యక్షుని జన్మదిన వేడుకు





**అక్షర విజేత ఖమ్మం :-**
మలిదశతెలంగాణఉద్యమకారుడు, మాజీ నగర అధ్యక్షులు, సోదరుడు డొకు పర్తి సుబ్బారావు అనారోగ్య కారణంతో ఈ మధ్యనే హాస్పిటల్ నుండి డీఛార్జ్ ఐన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఈరోజు వారి జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేపించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ఖమ్మం నగర BRS పార్టి నగర అధ్యక్షులు పగడాల నాగరాజు.

ఈ కార్యక్రమంలో నగర పార్టి ప్రచార కార్యధర్శి షేక్ షకీనా, 21వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టి ఇన్ చార్జి షేక్ ఉస్మాన్ పాల్గోన్నారు.

### నక్సల్ బరి,సాయుధ, రైతాంగ ఉద్యమానికి రుధిర తిలకం

# దిద్దిన మహోన్నత చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం పిడిఎస్‌యు

**- అరుణారుణ ఉషోదయపు బాటలు పరిచిన పి డి ఎస్ యు పోరాటాల చరిత్ర అజరామం**





**అక్షర విజేత ఖమ్మం:-**
ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు తన 50 ఏళ్ల పోరాటాల చరిత్ర అజరామమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఆదివారా నాడు ఎస్సార్ అని బిజీ యన్ ఆర్ కళాశాలలో జరిగిన పీడీఎస్సీ పూర్వం విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విప్లవ ధ్రువతార... ఇండియన్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి నేత్రుత్వంలో.. పోరాటల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటి వేదికగా ఆవిర్భవించి.. ఎందరో ప్రగతి కాముకులకు ఊపిరిలూది.. నియంతృత్వ, భూర్జువా, భూస్వామ్య పాలనపై జంగ్ సైరన్ మోగించి.. ఈ దేశంలో కొట్లాది మంది ప్రగతి కాముల పోరుబాటకు.. నగ్జల్బరీ సాయుధ రైతాంగ ఉద్యమానికి రుధిర తిలకం దిద్దిన మహోన్నత చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం పిడిఎసు యు . అని వారన్నారు.. మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల దిశానిర్దేశంలో... పీడిత ప్రజల బానిస విముక్తి కోసం... శాస్త్రియ యుద్ధ పంధాను పరిచయం చేసి... వేలాది మంది రక్త తర్పణంతో.. అరుణారుణ ఉషోదయపు బాటలు పరిచి.. నాడు.. నేడు పాలకుల వెన్నులో వణుకు పుట్టిస్తున్న 'ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ' ప్రాణం పోసుకుని 50 వసంతాలు గడిచిన నేపథ్యంలో.. దేశంలో విద్యార్థి ఉద్యమాలపై సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రగతిశీల ఉద్యమాలు లేకనే మత ఉన్మాదులు పెచ్చీర్లుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో భిన్నత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై బుద్ధి జీవులపై ప్రధానంగా ఉందని వారు గుర్తు చేశారు దేశ సమగ్రతకు భంగం కలిగే విధంగా కొన్ని శక్తులు పరిపాలన కొనసాగిస్తున్నాయని మధ్యతరగతి జీవులు వీటి పట్ల స్పందన లేదని వారన్నారు. అన్ని వర్గాలను చైతన్యం చేసే బాధ్యత ఇవాళ విప్లవ విద్యార్థి ఉద్యమాలపై ఉందని వారన్నారు ఈ క్రమంలో దేశంలో ఉన్న భిన్నత్వాన్ని కాపాడుకోవలసిన బాధ్యత పౌర ప్రజాస్వామిక శక్తులపై ఉందని వారు గుర్తు చేశారు 50 వసంతాల పిడిఎస్ స్వర్ణోత్సవ వేడుకకు సెప్టెంబర్ 30న హైదరాబాదుకు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమానికి ముందు పిడిఎస్ యు జెండాని పూర్వం విద్యార్థి వడ్డెల్లి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి రాయల రవికుమార్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు పురుషోత్తం మనోహర్ రాజు రమేష్ తిరుమలరావు ఎం పుల్లయ్య రామచంద్రరావు వై నాగేశ్వరరావు పి నాగేశ్వరరావు విజయ్ నాగిరెడ్డి రామారావు నరేందర్ గుర్ర అచ్చయ్య నరేందర్ ఆవుల అశోక్ శివయ్య పుల్లయ్య అర్జున్ రావు రామయ్య వెంకటేశ్వర్లు నాగవర్ధన్ ప్రదీప్ భరత్ శిరోమణి ఝాన్సీ లక్ష్మి కల్పన వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమస్యలను పరిష్కరించాలి

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**అక్షరవిజేత,చారకొండ:**
జేపల్లి గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ఆదివారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డినారాయణరెడ్డి నీకలిసి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ యువజన నాయకులు అశోక్ నాయక్.దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని జేపల్లి గ్రామ సమస్యలనుఎమ్మెల్యేదృష్టి కితీసుకెళ్లారు. జేపల్లిగ్రామపంచాయతపరిధిలోనిగ్రామాలలోస్తంభాలులేనికూడలిలోస్తంభాలనుఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని,జూపల్లి నుండి అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయించాలని అదేవిధంగా నెమలిగుట్ట తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి తో మాట్లాడి ఉపాధ్యాయులను నియమించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేని కోరారు.ఎమ్మెల్యే అనుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తారని వారు అన్నారు.



## హిందూ సంఘాల ఐక్యవేదిక నిరసన

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
తిరుమలలో జరిగిన అపచారానికి నిరసనగా వీరపట్నం నగర కేంద్రంలోని ఓం చౌరస్తా వద్ద హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తిరుమలలో లడ్డు ప్రసాదాన్ని జంతువుల అవశేషాలతో వచ్చిన నెయ్యి ద్వారా తయారు చేయడం ప్రపంచంలో ఉన్న కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని, దీనికి కారకులైన ప్రతి ఒక్కరికి వెంటనే చట్టపరంగా శిక్షించాలని తెలిపారు. ఇకనైనా హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనాన్ని తీసివేయాలని దేశవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాలను హిందూ ధార్మిక సంఘాలకు అప్పగించాలని, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని , అన్యమతస్తులకు ఎవరికి కూడా హిందూ దేవాలయాల్లో ఉద్యోగం, కాంట్రాక్టులు ఇవ్వరాదని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు రోహిత్ భానుచందర్, శివ, సంతోష్, రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగు సెమినార్‌ను

# జయప్రదం చేయండి

### - బి.దత్తు నాయక్ జిల్లా కార్యదర్శి

**అక్షర విజేత మహేశ్వరం**



మహేశ్వరం మండలం తుక్కుగూడ పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, సోమవారం తుక్కుగూడలో ఎస్ఎన్ గ్రాండ్ లో ఏఐటీయూసీ రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నాము. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ ఎమ్మెల్సీ వస్తున్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, వస్తున్నారు. కావున సెప్టెంబర్ 23 తారీకు సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే సెమినార్ లో అత్యధిక సంఖ్యలో కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయగలరని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె. రాజు, పి. దేవేందర్ గౌడ్, యాదగిరి, సురేష్, నరసింహ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.బి.దత్తు నాయక్ఏఐటియుసి జిల్లా కార్యదర్శి

## విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా హోమంలో పాల్గొన్న అందెల శ్రీరాములు






**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి ని పురస్కరించుకొని ఈరోజు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహా హెూమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, పాల్గొని విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీరాములు,ని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని, దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారన్నారు, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. కావున కులాలకు అతీతంగా హిందువులందరూ విశ్వకర్మ తత్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని పులిపినిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, విశ్వకర్మ సంఘం సభ్యులు కుమార స్వామి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

### - మానవత్వం చాటుకున్న స్నేహితులు

**అక్షర విజేత గజ్వేల్ :**



గజ్వేల్ నియోజకవర్గంలోని కుకు నూర్ పల్లి మండలంలో ని మంగోల్ గ్రామంలో తన చిన్ననాటి స్నేహి తుడైన గుమ్మడిదల స్వామి అనా రోగ్యంతో ఆదివారం తెల్లవారు జామున మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి పద వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన మైత్రి ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయంగా 15 వేల రూపాయలు అం దించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైత్రిఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ యొక్క స్నేహితుడిని కోల్పోవడం బాధాకరంగా ఉందని వివ రించడం జరిగింది. గతంలో ఎన్నో కార్యక్రమాలో తాను కూడా పాల్గొని ఆదివా రం తన మరణానికి కూడా ఇదే మైత్రిఫౌండేషన్ సహాయం చేయడంలో సభ్యుడైన గుమ్మడిదల స్వామి కి మా స్నేహితుల తరపున శ్రద్ధాంజలి తెలియజేయడం జరుగింది.ఈ కార్యక్రమంలో కోల వెంకటేశ్ , ఎల్ మహేందర్ ఎల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### చిత్రలేఖనంలో యూనివర్సల్

# విద్యార్థినికి జిల్లా ప్రథమ బహుమతి

**అక్షర విజేత తల్లాడ:**

సెప్టెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించి శభాష్ అనిపించుకున్నాడు స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత అనే విద్యార్థిని. చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన రక్షిత అనే విద్యార్థినికి శనివారం రాత్రి హైదరాబాద్ లోనే చిన్న జేయ స్వామి ఆశ్రమంలో బహుమతి ప్రధానం చేశారు. రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత మొదటి స్థానం సాధించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ రావడంతో బహుమతి ప్రధానాని శనివారం రాత్రి నిర్వహించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థులలో చిత్రలేఖనంలో ఉన్న ప్రావీణ్యతను వెలుగు తీయడం కోసం జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో రక్షిత చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రోత్సాహక సన్మానం తీసుకోవడం గమనియం. హైదరాబాదులో శనివారం చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతాల్ లో రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చిన్న జియర్ స్వామి చేతులు మీదుగా బహుమతులు సాధించటం గర్వనీయమని రక్షిత తల్లిదండ్రులు అంటున్నారు. లి ఈ సందర్భంగా రక్షిత కు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్



రావు, ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన రక్షితను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టీ కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, రవి, పీఈటి నాగేశ్వరరావు, రమేష్, అరుణ మనిషా, నాగమణి, భద్రకాళి, రోహిణి, బి జాన్ బి, లావణ్య, మణి, శ్రావణి, ఝాన్సీ, సిరి, రమ్య, మరియు వివిధ ఉపాధ్యాయులు అభినందించారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**అక్షర విజేత, కొమురవెల్లి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామంలో తాడూరి మల్లేశం వయస్సు 52 వృత్తి వ్యవసాయం కూలి పని చేసుకుంటూ జీవన ఉపాధి నడుపుతున్నారు. ఆరోగ్యం సహకరించక కడుపునొప్పితో బాధపడుతూ మనస్థాపానికి గురై క్షణిక ఆవేశంతో వారి వ్యవసాయ భావి వద్ద క్రిమిసంహారక మందు శనివారం సుమారు 6 గంటల ప్రాంతంలో సేవించాడు. బాధితుని భార్య వజ్రమ్మ చుట్టుపక్కల వారి సహకారంతో చేర్యాల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం వారి సూచనల మేరకు సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలో చనిపోయారు. ఈ విషయంపై తాడూరి బాబు వారి పెద్ద కుమారుడు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఉదయం ఫిర్యాదు చేయగా వేంటనే రాంసాగర్ గ్రామంలో ని ఘటన స్థలానికి చేరుకున్న విచారణ ప్రారంభించిన కొమురవెల్లి ఎస్ఐ ఎల్ రాజు గౌడ్, ఫిర్యాదుని మేరకు రాంసాగర్ గ్రామానికి విచ్చేసి ఘటస్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ రాజు గౌడ్ ఇరుగు పొరుగు వారిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకుని





పంచనామ నిమిత్తం ఏరియా ఆసుపత్రికి రిపోర్టును పంపించడం జరిగింది. సిద్దిపేట ఏరియా ఆసుపత్రిలో మార్చురిలో పార్థిక దేహానికి పంచినామ నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు పార్థిక దేహాన్ని అప్పగించడం జరిగింది. తాడూరి మల్లేశం ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. రాంసాగర్ గ్రామంలో తాడూరి మల్లేశం అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరినీ ఆప్యాయతగా పలకరించేవాడని వారి మరణాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రముఖులు, రాంసాగర్ గ్రామ ప్రజలు.

### విశ్వకర్మ మహాయజ్ఞము,పూజా కార్యక్రమంలో పాల్గొన్న

# మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరంఅక్షర విజేత,**

మహేశ్వరం నియోజకవర్గం, పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ అడవి రెడ్డి గార్డెన్లో జరిగిన విశ్వకర్మ మహాయజ్ఞం పూజా



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి,కి విశ్వకర్మ కుటుంబ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ అరవింద్ శర్మ, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, ఆర్కే పురం అధ్యక్షులు నాగేష్ , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేటర్ ఏనుగు రామి రెడ్డి , సీనియర్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, విశ్వకర్మ కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణీత్ పార్థివదేహానికి నివాళులర్పించిన

# మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరంఅక్షర విజేత,

ఇటీవల కెనడాలో 15/09/2024 వ తేదీన ప్రమాదవశాత్తు మరణించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువకుడు అడపు ప్రణీత్ మృతదేహము వారి నివాసము బాలాపూర్ ఎక్స్ రోడ్ అయోధ్య నగర్ కు చేరుకోవడం జరిగినది.. గత రెండు రోజుల క్రితం ఈ విషయం తెలిసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ధైర్యాన్ని చెపరు .తదుపరి ప్రణీత్ మృతదేహాన్ని త్వరగా ఇండియా కు తీసుకురావడానికి కృషి చేయాలని సబితా ఇంద్రారెడ్డి,ని వారి కుటుంబ సభ్యులు కోరారు, సబితా ఇంద్రారెడ్డి వెంటనే కేంద్ర మంత్రి,కిషన్ రెడ్డి కి, మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,కి ఫోన్ ద్వారా తెలియజేసి తొందరగా ప్రణీత్ మృతదేహం త్వరగా ఇండియా కి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగినది. ఈ రోజు ప్రణీత్ పార్థివదేహం వారి నివాసం చేరుకున్న వెంటనే హుటాహుటిన బయలుదేరి వారి నివాసం వెళ్లి, ప్రణీత్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, శోక సంద్రం లో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,

## 44వసంతాలు పూర్తి అయిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవం

- గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్,వారి చిన్ననాటి మిత్రులు
- 44 సంవత్సరాల తరువాత స్నేహితుల ఆత్మీయ కలయిక



అక్షర విజేత గద్వాల్ టౌన్

గద్వాల జిల్లా కేంద్రంలోని బీరెల్లి చౌరస్తా గల SVS బంక్యూట్ హాల్లో జరిగిన 1979 – 80 బ్యాచ్ ప్రభుత్వ ప్రాక్టింగ్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ఎస్ ఎస్ సి బ్యాచ్ చిన్ననాటి మిత్రులు హాజరయ్యారు.ముందుగా పాఠాలు చెప్పిన గురువులు లక్ష్మీదేవి నాగేశ్వరరావు నర్సోజి రావు కృష్ణయ్య కీ పూలమాల వేసి శాలువా కప్పి మెమొంటోను అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.44 సంవత్సరాలు తర్వాత అందరీ స్నేహితులను కలుసుకోవడంతో చాలా ఆనందంగా ఉందన్నారు ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరించుకొని వారి కుటుంబల పరిస్థితిలను, యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం గురువులతో కలిసి అందరూ విందు భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాక్టింగ్ హై స్కూల్ పాఠశాల గురువులు, ఎస్ ఎస్ సి బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగులకు ఆత్మీయ సమ్మేళనం..



అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్

ఉద్యోగరీత్యా సుదీర్ఘకాలం శాఖపరమైన సేవలను అందించి విశ్రాంత జీవితం గడుపుతున్న విశ్రాంత ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయమని సమాచార పౌర సంబంధాల శాఖ పూర్వపు సంచాలకులు బి రాజమౌళి అన్నారు.ఆదివారం రోజున హనుమకొండ వడ్డేపల్లి జంక్షన్ సమీపంలో గల శ్రీమాత బంకేట్ హాలులో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విశ్రాంత ఉద్యోగులలో ఆత్మీయ అనుబంధం తో పాటు ఆత్మ స్థైర్యం పెంపొందుతుందని శాఖా పరంగా జిల్లా స్థాయిలో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రంలో ప్రధమమని పేర్కొన్నారు. ఇలాంటి వినూత్న ధోరణిలో కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం అందరిలో ఒక నూతన ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తుంది అన్నారు. ఇలాంటి దృక్పథం ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విశ్రాంత అధికారులు సిబ్బంది తమ అనుభవాలను అభిప్రాయాలను పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత అధికారులు పాకాల భాస్కర్, ముర్తుజా, వెంకటనారాయణ, మల్లయ్య, ఇమ్మానియేల్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సారయ్య, విధుమౌళి, సుధాకర్, దేవేందర్ రెడ్డి, సుదర్శన్ – వయోవృద్ధులు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ ఆహ్లాదకర వాతావరణంలో సామూహిక భోజనం చేశారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విశ్రాంత ఉద్యోగులకు విశ్రాంతి అధికారి పాకాల భాస్కర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు

# అనే కార్యక్రమంను నిర్వహించిన పోలీసు కళాబృందం

- శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి
- మూఢనమ్మకాలు నమ్మవద్దు
- సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత, కొమురవెల్లి:

పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం శనివారం రాత్రి మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "నర్సాయపల్లి" గ్రామంలో నిర్వహించడం జరిగింది. మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మరియు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కళాబృందం సభ్యులు సామాజిక రుక్మతుల గురించి ప్రజలను చైతన్య పరుస్తున్నందుకు అభినందించి, గ్రామ పెద్దలు కళాబృందం సభ్యులను శాలువతో సన్మానించారు. మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, నాటకాల, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఏఎస్ఐ జగదీశ్వర్, ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత పార్టీ నాయకులే ఛీ కొడుతున్న పదవిలో కొనసాగుతున్న కొమ్మూరి

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

అక్షర విజేత, కొమురవెల్లి:

కొమురవెల్లి పార్టీ ఆఫీసులో ఆదివారం రోజు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద దాసరి ప్రశాంత్ తో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సొంత నాయకులే కొమ్మూరి వైఖరి నచ్చక చి కొడుతున్న సిగ్గు లేకుండా ఆ పదవిని అడ్డుపెట్టుకుని అక్రమాల కు పాల్పడుతున్న కొమ్మూరి ఆయనకు వత్తాసు పలుకుతున్న నాయకుల్లారా ఖబర్దార్ నీతిగా నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న మల్లారెడ్డిని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టే మల్లారెడ్డి ప్రతాపరెడ్డిని డైరెక్ట్ గా విమర్శిస్తుంటే ఆయన సమాధానం చెప్పకుండా అతని చెంచగాళ్లతో అనిపిస్తున్నాడంటే అతని తప్పులు ఒప్పుకున్నట్టే అతడు దేవాదుల కాలువ పైన బిల్డింగ్ కట్టింది నిజం కాదా అది మీ కళ్ళకు కనబడత లేదా మేము నిరూపిస్తే ఆ బిల్డింగును కూలగొట్టే ధైర్యం మీకుందా భూదాన్ భూములను ఆయన కబ్జా చేసింది నిజం కాదా సబ్ రిజిస్టర్ ఆఫీసర్ని బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నది నిజం కాదా కొమురవెల్లి లో దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతుంటే వారితో చేతులు కలిపి ఆ భూములు దేవస్థానముకు చెందకుండా చేస్తున్నది నిజం కాదా ఒక పార్టీ ప్రతినిధి అయి ఉండి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నది నిజం కాదా వీటికి సమాధానం చెప్పండి కళ్ళులేని కబోదుల్లారా అసలు ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ కి ప్రతాపరెడ్డి తో పాటు మీరు కూడా పోయి పరీక్షలు చేయించుకోండి అప్పుడు తెలుస్తది ఎవరికి కళ్ళు లేవు ఎవరి మతిభ్రమించిందో ఇటువంటి చిల్లర ఆరోపణలు మానుకొని మీ యొక్క ప్రతాప్ రెడ్డి మైండ్ సెట్ మార్చండి లేదంటే ఎర్రగడ్డ హాస్పిటల్ లో చేరండి అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అని వారు అన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు దాసరి చక్రపాణి ఆరుట్ల రవీందర్ సార్ల యాదయ్య బాలస్వామి, కర్రోళ్ల ఎల్లయ్య నీల బిక్షపతి తాడూరి భరత్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో ముందు ఉండే పార్టీ భారతీయ జనతా పార్టీ

- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా మహా యజ్ఞంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లో రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యదీష్, ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్,రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, పాల్గొని ప్రారంభించారు.



ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్,మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశహితం కోసం, సమాజం కోసం పనిచేసే పార్టీ అని, మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మన దేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చారని, దేశ ప్రజలందరూ కలిసి వరుసగా మూడుసార్లు మోదీ,కి ప్రధానమంత్రిగా అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. మోడీ, జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మరిన్ని సేవా కార్యక్రమాలతో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పల్లె పల్లెలో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోరెడ్డి అర్జున్, స్థానిక కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మధుమోహన్ గుప్తా, శ్రీనివాస్, మాధవ రెడ్డి, బుర్ర దిలీప్ గౌడ్, రఘు గౌడ్, చింతల రాఘవేందర్ ముదిరాజ్, మునవత్ దేవేందర్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# లయన్ కెవి రమేష్ రాజ్‌కు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ లయన్ ఇమేజ్ అవార్డు

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320సి డిస్ట్రిక్ట్ అవార్డ్స్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్, ఇబ్రహీంపట్నం నుండి లయన్ కె.వి.రమేష్ రాజు "డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ లయన్ ఇమేజ్" అవార్డును అందుకోవడం జరిగింది. 2023–24 సంవత్సరానికి లయన్స్ క్లబ్ తరఫున సేవ కార్యక్రమాలకు అభినందించి అవార్డు ఇవ్వడం జరిగింది. ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ జి.బాబు రావు, లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.హరీష్ రెడ్డి చేతుల మీదుగా లయన్ కె.వి.రమేష్ రాజు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహనరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వి.కృష్ణా ప్రసాద్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు, వివిధ లయన్స్ క్లబ్స్ నుండి వచ్చిన లయన్ సభ్యులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



### మృతురాలి కుటుంబాని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:**
గజ్వేల్ నియోజకవర్గంలోని అహ్మది పూర్ గ్రామంలో బోగరి సుమిత్ర ఆదివారం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి,వైస్ చెర్మన్ సర్దార్ ఖాన్,మాజీ చేర్మెన్ గడిపల్లి భాస్కర్,సుఖేందర్ రెడ్డి,బాలరాజ్ గౌడ్, రామా గౌడ్,అంజా గౌడ్, మతిన్ భాయ్, సమీర్, నక్క రేగొండ, రాములు గౌడ్,సొక్కం సురేష్, శివారెడ్డి, జహీర్,అజ్గర్,చంద్ర రెడ్డి, గోపాల్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఆర్టీఐ కార్యకర్త, విజల్ బ్లోయర్

**- అష్రఫ్ పై తప్పుడు నివేదిక ఇచ్చిన డిస్టిక్ లెవెల్ కమిటీ**

**- జిల్లా స్థాయి కమిటీపై కేసు నమోదు చేసిన కాగజ్ నగర్ రురల్ పోలీసులు**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయు లు, ఆర్టిఐ ఆక్టివిస్ట్, విజిల్ బ్లోయర్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల బెస్ట్ ఆర్టీఐ అవార్డు గ్రహీత మొహమ్మద్ అష్రఫ్ పై తప్పుడు నివేదిక ఇచ్చిన డిస్టిక్ లెవెల్ కమిటీపై కేసు నమోదు చేసిన కాగజ్ నగర్ రూరల్ పోలీసులు ఆర్టిఐ విజిల్ బ్లోయర్ ఆశ్రఫ్ పై 11అంశాల పై వచ్చిన ఫిర్యాదు పై విచారణ చేసిన డిస్టిక్ లెవెల్ కమిటీ తప్పుడు నివేదిక ఇచ్చి కేసును తప్పుదోవ పట్టించిందని ఆర్టిఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ అష్రఫ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా అప్పటి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి. రాజేశం, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ సజీవన్ డిస్టిక్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ కే.సత్యనారాయణరెడ్డి జిల్లా ఇన్చార్జ్ మైనార్టీ అధికారి షేక్ మహమూద్ జిల్లా ఇన్చార్జ్ వ్యవసాయ శాఖ అధికారి ఆర్. శ్రీనివాసరావు, ఇంటర్ విద్యాశాఖ నోడల్ అధికారి జి శ్రీధర్ లపై 166, 166A,167, 464, 499, 500, 501 సెక్షన్స్ క్రింద కేసు నమోదు చేసినట్లు ఆర్టిఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ ఆశ్రఫ్ ఒక ప్రకటనలో తెలిపారు..

## అతి పవిత్రమైన తిరుపతి లడ్డుకు అపవిత్రత

**- కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు**

**- సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆవేశం**



**అక్షర విజేత గజ్వేల్ :**
ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి పాత్రుడైన తిరుపతిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు విషయమై రాజకీయాలు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా ఆదివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ నీ దర్శనం కాకపోయినా నీ ప్రసాదం చూస్తే నిన్ను చూసినట్టే అని మురిసిపోయేవాళ్లం కానీ ఈనాడు ఈ ప్రసాదం చూస్తేనే భయపడే స్థితికి వచ్చామని, ఇకనైనా ఉన్నత అధికారులు కళ్లు తెరవాలన్నారు. తిరుపతి లడ్డు రుచి, వాసన ప్రపంచంలో ఏ లడ్డుకు ఉండదన్నారు. పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ లడ్డు పవిత్రతను దెబ్బతీస్తున్నారన్నారు. ఇకనైనా మేల్కొని దేవాలయం పై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుర్లపల్లి వెంకటేశం, ముడిపడిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరండి

**- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్...**



**అక్షరవిజేత కాజిపేట విశ్వ**
వడ్డేపల్లి ఇంట్లో ఆదివారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో సమావేశం ఈ సందర్బంగా మాట్లాడుతూ...రేపు అనగా 23 సోమవారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో కలిసి హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ ఆఫీసు ముందు ముందు ధర్నా కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన తెలుపనున్నట్లు తెలియజేశారు భవన నిర్మాణ రంగ కార్మికుల డిమాండ్స్ న్యాయమైనవి అని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలి, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలి, బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చు చేయాలి ఇతర శాఖలకు బోర్డు నిధులు మళ్ళించరాదని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన 1 లక్ష మోటారు సైకిల్స్ ను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన కార్మిక భవనాల స్థలాలలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్మికులు ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూపాయలు 1లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్లు, గృహవసతి, కార్మిక అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న వేలాది క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ. డి సి ఎల్ .జూనియర్ అసిస్టెంట్. పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు,కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణ లపై రెండు శాతం సెస్ వసూలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు, టీ బీ ఎన్ ఆర్ కే ఎస్ నాయకులు ఇంజాల మల్లేశం, నాయిని రవి ,తేలు సారంగపాణి. పాలడుగుల శివకుమార్. సిరికొండ బిక్షపతి . పానుగంటి కొండన్న, ప్రసాద్, చార్లెస్ బాబు, శ్యామ్ తదితరులు కార్మిక సంఘాల నాయకులు పాల్గున్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని 27న ఎస్ఎఫ్ఐ చలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ తెలంగాణా రాష్ట అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి**



**అక్షర విజేత, కొమురవేల్లి:**
రెండు రోజులుగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యార్థిని రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథి గా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త్యంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో పెండింగ్ లో స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని దేశ వ్యాప్తంగా పేదలకు దూరం చేసే నేషనల్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి స్వాగతిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ఇప్పటి వరకు దాదాపు 9 నెలలు గా డైట్ బిల్లులు రాకుండా విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లలో మౌలిక సదుపా యాలు లేక రాష్ట వ్యాప్తంగా విద్యార్థులు రోడ్ల మీదకి వస్తున్నారని వారు అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల మహిళల పైన అకృత్యాలకు పెరుగుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట గర్ల్స్ కన్వీనర్ పూజా ఎస్ఎఫ్ఐ రాష్ట సహాయ కార్యదర్శి మమత, కిరణ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ నాయకులు తాడూరి భరత్ కుమార్, సంతోష్, ప్రవీణ్, అభి, షారుక్, మధు నవనీత అంజలి తదితరులు పాల్గొన్నారు.

### వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**అక్షర విజేత దుగ్గొండి**
వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోనిప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం, మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాన్ని, గిర్నిబావి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ.సందర్భంగా వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ లలోని ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించేందుకు వార్డెన్లు ప్రిన్సిపల్స్ లకు తగు సూచనలు చేశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. హాజరు తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ప్రతి సోమవారం నర్సంపేట వైద్య ఆసుపత్రి డాక్టర్స్ తో వైద్య పరీక్షలు చేయంచాలని సంబంధిత హాస్టల్ వార్డెన్లు ఆదేశించారు.కలెక్టర్ వెంట సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమం

**- మండల పార్టీ అధ్యక్షుడు తుమాటివరప్రసాద్ రెడ్డి**



**అక్షర విజేత కోదాడ.**
మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యవసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి వరద బాధితులనుఆదుకునేందుకుసాయి శక్తుల కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరితో సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇర్ల సీతారం రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రేవురి వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మన్ ఓ. శ్రీనివాస్ రెడ్డి, శరభయ్య , రెడ్డిపూడి అనంత రామయ్య , శెట్టి పూర్ణచంద్రరావు ,శెట్టి నాంచారయ్య, డైరెక్టర్ శెట్టి శ్రీనివాసరావు, చేప తిరపయ్య , చేతుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారునికి నివాళులర్పించిన ఐజ అఖిల పక్ష కమిటీ నాయకులు



**అక్షర విజేత అయిజ**
జోగులాంబ గద్వాల్ జిల్లా, ఐజ మండలం, ఎక్లాస్ పురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వీరభద్రప్ప నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆయన మరణ వార్త విన్న ఐజ అఖిల పక్ష కమిటీ నాయకులు గ్రామానికి వెళ్లి నివాళులు అర్పించడం జరిగింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో గ్రామములో, మండలంలో చురకైన కార్యకర్తగా నాయకునిగా పనిచేసిన బద్రి క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. సౌమ్యుడు అందరితో కలిసిమెలిసి తిరిగే బద్రి లేకపోవడం తీరనిలోటని వారు పేర్కొన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న బద్రి లేకపోవడం సోచ నీయమని వారు వాపోయారు. కుటుంబ సభ్యులకు ధైర్యము ఇచ్చి అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, తాహెర్, రంగు మద్దిలేటి, దండోరా ఆంజనేయులు, హను మంతు జగపతి రెడ్డి, ఠాగూర్ కృష్ణ, కురువ వీరేష్,ఏక్లాస్ పురం ఆంజనేయులు, కురువ చిన్న తిమ్మప్ప, తట్టే మహేష్, కుత్బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత నర్సంపేట**
రంగారెడ్డి గార్డెన్ లో నర్సంపేట పట్టణానికి చెందిన గందు నవీన్ కుమార్ – లావణ్య దంపతుల కుమార్తె దీక్షిత కు నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో సైప సురేష్ బాదం రంజిత్ సుజిత్ అచ్చ దయాకర్ కొంకిసా విఘ్నేష్ ఎర్ర రాజు మోర్చ పట్టణ బానోత్ రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు,

## చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత నర్సంపేట**
రంగారెడ్డి గార్డెన్ లో నర్సంపేట పట్టణానికి చెందిన గందు నవీన్ కుమార్ – లావణ్య దంపతుల కుమార్తె దీక్షిత కు నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో సైప సురేష్ బాదం రంజిత్ సుజిత్ అచ్చ దయాకర్ కొంకిసా విఘ్నేష్ ఎర్ర రాజు మోర్చ పట్టణ బానోత్ రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు,

## మర్రిపల్లిలో పత్తి పంటపై రైతులకు సూచనలు సలహాలు

**అక్షరవిజేత,చారకొండ**
పత్తి పంటపై ప్రభాత్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి లింగం ఆధ్వర్యంలో ఆదివారం మర్రిపల్లి గ్రామపంచాయతీ రైతులకు రైతు పంట పొలంలో అవగాహన కల్పిం చారు.ప్రస్తుత పరిస్థితులో పత్తి పంటకు ఆశిస్తున్న తెగుళ్ల నివారణ కొరకు, అదేవిధంగా వర్షాకాలం కారణంగా పత్తి పంట సాలల్లో నీరు నిలిచిపోవడం ద్వారా పత్తికి ఎర్ర గుమ్మడి తెగులు ఆశిస్తుంది కాబట్టి,నివారణ కొరకు రైతులు వర్షపు నీరును నిల్వ ఉండకుండా చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో రైతులు మద్ది వెంకటరెడ్డి,సుధాకర్ రెడ్డి,జంగారెడ్డి,తాగు నాయక్,అంజన్ రెడ్డి,బుచ్చిరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,కృష్ణారెడ్డి,యాదవ రెడ్డి,రవీందర్ రెడ్డి,పాండు నాయక్,సత్యనారాయణ రెడ్డి,శేఖర్ రెడ్డి,పాండు,రాజు,బొజ్జ నాయక్,రామచంద్రయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



### అనుమానాస్పద రీతిలో చనిపోయిన అమ్మాయి

# కుటుంబానికి న్యాయం చేయాలి

**అక్షర విజేత కేటీ దొడ్డి**
– ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

జోగులాంబ గద్వాల కేటీ దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన కర్రెప్ప మరియు లక్ష్మమ్మల కూతురు ఇందిర మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి నిన్న చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ ఆత్మహత్యకు గల కారణం లైంగి కంగా అమ్మాయిని వేధించడమేనని,ఈ మరణం వెనుక ముగ్గురు యువకులు లైంగికంగా దాడిచేసి అఘాయిత్యానికి పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆరోపించిన నేపథ్యంలో ఈరోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆరోపించిన వివరాల ప్రకారం గ్రామంలో ముగ్గురు యువకులు అమ్మాయి వెంటపడి పొలం దగ్గర లైంగికంగా దాడి చేయడమే గాక బెదిరింపులకు పాల్పడ్డారని ఇందిర చెల్లెలు అడ్డుపడితే చంపుతామని బెదిరించారని ఆరోపిస్తున్న నేపథ్యంలో పోలీసు లు నిష్పక్షపాతికంగా లోతైన విచారణ జరిపి నిందితులపై హత్య కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈమధ్య జిల్లాలో వరుస సంఘటనలు జరగడమే కాక 19 సంవత్సరంలోపు యువకులు పెడదా రినబట్టి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఇలాంటి చర్యలకు పాల్పడుతు న్నారని వీటన్నిటి పైన పోలీసులు దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు ఖండించడమే కాక ఇట్లాంటి వాటిని ప్రోత్సహించకూడదని, ప్రజలను రక్షించాల్సిన కొందరు నాయకులు నేరస్తులకు భద్రత కల్పిస్తున్నారని



ప్రజల్లో అపోహ ఉందని విమర్శించారు. పరామర్శించిన వారిలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, వన్నప్ప,రేణప్ప, భీమన్ గౌడ్,దస్తగిరి గౌడ్ రామాంజనేయులు, బంగి పరుష, అంజి, దొడ్డన్న,తదితరులు ఉన్నారు.

# బాపూజీ గ్రంథాలయం అభివృద్ధికి కృషి కృషి చేస్తాం






**అక్షర విజేత,నిదానబాద్ సిటీ :**
జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి బాపూజీ గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చైర్మన్ భర్తల పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బాపూజీ వచనాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బాపూజీ వచనాలయము అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. తమ కమిటీ పదవిని చేపట్టాక కొంత అభివృద్ధిని సాధించిందని అన్నారు. కొంతమంది గ్రంథాలయ అభివృద్ధిని అడ్డుకుంటూ కోర్టుకు వెళ్లారని, సైతం కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ గ్రంథాలయానికి నెలకు 1,50,000 రూపాయల ఆదాయం వస్తుందన్నారు. గ్రంథాలయానికి ఆదాయం సరిగ్గా లేనందున తామే మున్సిపల్ టాక్స్ ను కడుతున్నామన్నారు. గతంలో గ్రంథాలయానికి 10 లక్షల రూపాయల ఆదాయం ఉండిందని, దాంతో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం 70 లక్షల ఆదాయం ఉందన్నారు. బాపూజీ గ్రంథాలయ అభివృద్ధికి కిరాయిదారులు సహకరించడం లేదని, అయినా గ్రంథాలయ అభివృద్ధిని ముందుకు తీసుకువె ళ్తామన్నారు. అందరి సహకారంతో కిరాయి దారుల ఆగడాలను నియంత్రించాలని గలిగామన్నారు. తెలంగాణలోనే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నా బాపూజీ వచనాలయాన్ని మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. కులమతాలకతీతంగా ఈ బాపూజీ గ్రంథాలయాన్ని నడుపుతున్నామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి, సలహాదారుల సూచనలను తీసుకుంటున్నామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ నిచ్చారని ఆయన గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ 5 లక్షలు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ 20 లక్షలు, పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ 25 లక్షలు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ 5 లక్షలు, అర్బన్ ఎమ్మెల్యే దాంప స్వీటీ నారాయణ తర్వాత సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రస్తుతం మూడు కోట్ల రూపాయలతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ఎవరైనా దాతలు 10 లక్షలు ఇచ్చినట్లయితే శిలాఫలకంపై వారి పేరును పెట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ వచనాలయంలో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థుల కోసమే ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని, దాతలు అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు. అందరి సహకారంతో బాలాజీ వచనాలయాన్ని అభివృద్ధి చేస్తామని మరోసారి ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వచనాలయం ప్రధాన కార్యదర్శి బాలకిషన్, కోశాధికారి గంగదాసు,జైట్ కార్యదర్శి హనుమంతరావు హనుమం తరావు, లీగల్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, మీసాల సుధాకర్, లక్ష్మీనారాయణ, ప్రతాపరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు స్వేరోస్ నిత్యావసరాల పంపిణీ

## – డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

**అక్షరవిజేత కోదాడ.**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలతో వచ్చిన ఆకస్మిక వరదలకు నష్టపోయిన కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి,కూచిపూడి గ్రామాలలో స్వేరోస్ బియ్యం,నిత్యవసర సరుకులను పంపిణీ కార్యక్రమం ఆదివారం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా బాధితులకు ఈ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వరదలతో ఎంతో నష్టపోయిన బాధితులకు స్వేరోస్ తమ సొంత ఖర్చులతో బాధితులకు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని,తల్లిదండ్రులు తమ కన్నవారికి తోబుట్టువులు రక్తం పంచుకున్న వారికి కూడా ఏమీ ఇవ్వని ఇలాంటి సమయంలో స్వేరోస్ సమాజంలో బాధపడుతున్న వారిపట్ల దాతృత్వ గుణాన్ని కలిగి సహకరించడం స్వేరోస్ లక్షణాలలో ముఖ్యమని,బాధిత ప్రజలు ఈ కష్ట సమయాన్ని దిగమింగుకొని భవిష్యత్తులో మీ తలరాతలు మార్చేలా బిడ్డలను గొప్ప వారిగా తీర్చిదిద్దుకోవాలని అప్పుడే సమాజ తలరాతను మార్చే వ్యక్తులను తయారు చేసిన వారవుతారని ఆకాంక్షించారు. అనంతరం స్వేరోస్ నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ రెండు గ్రామాలలో దాదాపు 250 కుటుంబాలకు 10 కేజీల బియ్యం, పప్పు నూనె గోధుమపిండి పంచదార ఉప్పు పసుపు కారం తదితర 10 సరుకులను,ఇండ్లలో నీరు చేరి తీవ్రంగా నష్టపోయిన వారికి పరుపులను, మొత్తంగా రెండు గ్రామాలలో దాదాపు 7 లక్షల విలువచేసే వస్తువులను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. తొగర్రాయి గ్రామంలో అవ్వ తారాబాయికి భీమ్ హౌస్ కట్టిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీరియస్ నెట్వర్క్ వైస్ చైర్మన్ బాల ప్రసాద్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరన్న,చెరుకుపల్లి కిరణ్,మచ్చా నరసయ్య,ఎలమర్తి శౌరి,కొండా భీమయ్య గౌడ్,బెజవాడ





శ్రావణ్,మాతంగి ఏసుబాబు,మైలారం జగన్,వీరస్వామి,నాగార్జున, లక్ష్మణ్,సునీత, కనకతార,పద్మ,ధనమ్మ, అంబేద్కర్,శాంసన్ తదితరులు పాల్గొన్నారు..

# శిథిలవస్థకు చేరి కులుతున్న విద్యుత్ ఆరోగ్య కేంద్ర భవనం

## - చిత్తశుద్ధి లేని అధికారులు ప్రజాప్రతినిధులు...






**అక్షర విజేత మోర్తాడ్ :**
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రభుత్వ విద్యుత్ ఆరోగ్య కేంద్ర భవనం అతి పురాతనమైనది కావడం వల్ల, చిరుజల్లులు, వర్షాలు కురవడం వల్ల శిథిలావస్థకు చేరి, విద్యుత్ ఆరోగ్య ఉప కేంద్ర భవనం కూలి పోతున్నది. ఈ భవనంలో నిత్యం విద్యుత్ అధికారులు నివసిస్తుంటారు. శిథిలవస్థకు చేరి కులుతున్న భవనంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది సైతం నివసించలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ ఆరోగ్య కేంద్ర భవనం వెనుక ప్రాంతంలో, ప్రక్క ప్రాంతంలో శిథిలవస్థకు చేరి కూలిపోయింది. నిత్యం ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా కృషి చేసేందుకు విద్యుత్ అధికారులు సిబ్బంది ఈ భవనంలోనే నివసించాల్సి ఉంటుంది. కాగా భవనం పూర్తిగా ఎప్పుడు కూలిపోతుందో, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని సిబ్బంది, విద్యుత్ అధికారులు సైతం బయటే ఉండి విధులు విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విద్యుత్ ఉపకేంద్ర భవనం 1977 లో కీర్తిశేషులు దివంగత మాజీ మంత్రివర్యులు అర్గుల్ రాజారాం చేతుల మీదుగా ఈ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ భవన0 నిర్మించి 50, సంవత్సరాలు కావస్తున్న గత పాలకులు గాని, స్థానిక ప్రజాప్రతినిధులు గాని, అధికారులు కానీ పట్టించుకోను దాఖలాలు లేవని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. గత పది సంవత్సరాలుగా బాల్కొండ ఎమ్మెల్యేగా, మాజీ మంత్రిగా కొనసాగినప్పటికీ, ప్రస్తుతము బాల్కొండ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వేముల ప్రశాంత్ రెడ్డి సైతం ఈ ఈ భవనం దుస్థితిపై పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత ఉద్యోగులు ముందస్తు ఉన్నారని, గత పాలనలో పాలకులు పదేపదే విద్యుత్ అధికారులను మెచ్చుకోవడం జరిగింది కానీ, విద్యుత్ అధికారు లు నివసిస్తూ విధులు నిర్వర్తించే విద్యు త్ అధికారుల ,సిబ్బంది, ఉండే విద్యుత్ ఆరోగ్య కేంద్ర భవనం శిథిలవస్థకు చేరినప్పటికీ, కూలిపోతున్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల, అభివృద్ధి ఏ మేరకు జరిగిందని, ఇందుకుసాక్ష్యంగామోర్తాడ్ లోని విద్యుత్ ఆరోగ్య కేంద్ర భవనం దుస్థితి పరిశీలిస్తే అర్థమవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలను, నీటిప్రవాలను సైతం లెక్కచేయకుండా, తమ ప్రాణాలను సైతం ఫణ%శీ%గా పెట్టి విద్యుత్ అంతరాయం లేకుండ,ప్రజలకు నిరంతరంగా విద్యుత్ సరపర చేస్తూ, ఎలాంటి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది కృషిచేసి మొదటి స్థానంలో నిలిచారని సాక్షాత్తు సీ.ఎం. రేవంత్ రెడ్డి విద్యుత్ అధికారులను, సిబ్బందిని, అభినందించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడం నూతల ప్రభుత్వం పాలన రావడం జరిగింది. నూతన ప్రభుత్వ పాలనలో సైతం శిథిలావస్థకు చేరి కులుతున్న మండల కేంద్రమైన మోర్తాడ్ లోని విద్యుత్ ఉప కేంద్ర భవనంను, సంబంధిత అధికారులు గానీ, జిల్లా అధికారులు గాని, పట్టించుకోకపోవడం, పర్యవేక్షించకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. బాల్కొండ ఎమ్మెల్యేగా వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపొందడం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సైతం స్థానికంగా ఉన్నప్పటికీ మోర్తాడ్ లోని అతి పురాతనమైన, శిథిలవస్థకు చేరి కూలుతున్న భవనాన్ని, కాంగ్రెస్ నాయకులు సైతం పట్టించుకోకపోవడం పట్ల విడ్డూరంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు, బాల్కొండ ఎమ్మెల్యే, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ప్రత్యేక చొరవ చూపి, మోర్తాడ్ లోని విద్యుత్ ఉప కేంద్ర భవనంను సందర్శించి, పరిశీలించి, శిథిలవస్థకు చేరి కులుతున్న విద్యుత్ ఉపకేంద్ర భవనంను, పూర్తిగా తొలగింపజేసి, నూతల విద్యుత్ నూతన విద్యుత్ ఉప కేంద్ర భవనానికి నిధులు మంజూరు చేయించి, భావన నిర్మాణానికి కృషి చేయాలని స్థానికులు, మండల ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా గత 20, సంవత్సరాలుగా విద్యుత్ బిల్లులు చెల్లించే విద్యుత్ అధికారులు సైతం అద్దె భవనంలో కొనసాగుతుంది. గత పాలకులు సైతం పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వ పాలనలో విద్యుత్ బిల్లులు చెల్లించే నూతన విద్యుత్ భవనం నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించి భవనం నిర్మాణం పనులు చేపట్టాలని స్థానికులు, మండల వాసులు కోరుతున్నారు.

## సెప్టెంబర్ 22 వర్ధంతి సందర్భంగా..

# బహుముఖ ప్రజ్ఞాశాలి అడవి బాపిరాజు



**అక్షర విజేత ముదిగొండ:-**
బావా బావా పన్నీరు అనే పాట ఓ తరాన్ని ఊపేసింది. దీన్ని రాసింది బాపిరాజు.ఆయనని ఒక్క పదంలో కుదించలేము. ఒక్క కళకు పరిమితం చేయలేము. ఆయన తెలుగువారి రవీంద్రనాథ్ ఠాగూర్ అంటే కాదనడానికి ఎవరికీ ధైర్యం చాలకపోవచ్చు. కథ, కవిత, సంగీతం, నాటకం, చిత్రకళ, నవల... ఇలా సకల రంగాలలోనూ ఆయన తన అపారమైన ప్రజ్ఞను ప్రదర్శించారు. అభిమానులను సంపాదించుకున్నారు.బాపిరాజు పశ్చిమ గోదావరి జిల్లా లోని భీమవరంలో అక్టోబర్ 8, 1895 న కృష్ణయ్య సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. భీమవరం హైస్కూలులో చదివి, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ లో బి.ఏ, మద్రాస్ లా కాలేజ్ లో బి.ఎల్ పట్టం పొంది, కొంతకాలం న్యాయవాద వృత్తి నిర్వహించిన తరువాత తన ఇతర వ్యాసంగాలలో కృషిని సాగించడానికి ఆ పనిని విరమించారు. 1934 నుండి 1939 వరకు బందరు నేషనల్ కాలేజిలో అధ్యాపకునిగా పనిచేశారు. 1944లో హైదరాబాదు నుండి వెలువడే తెలుగు దినపత్రిక మీజాన్ సంపాదకునిగా పనిచేశారు. తరువాత విజయవాడఆకాశవాణిరేడియో కేంద్రంలో సలహాదారునిగా ఉన్నారు. 'నవ్య సాహిత్య పరిషత్' స్థాపించినవారిలో బాపిరాజు ఒకరు. చిత్రకళను నేర్పడానికి గుంటూరులో ఒక ఫౌండేషన్ ప్రారంభించారు.బాపిరాజుకు చిన్ననాటినుండి కవితలు రాసే అలవాటు ఉండేది. బాపిరాజు నవల నారాయణరావు కు ఆంధ్ర విశ్వకళా పరిషత్ అవార్డు లభించింది. ఆయన చిత్రించిన చిత్రాలలో 'సముద్ర గుప్తుడు', 'తిక్కన' ప్రసిద్ధమయ్యాయి. విశ్వనాథ సత్యనారాయణ గేయ సంపుటి కిన్నెరసాని పాటలు బాపిరాజు చిత్రాలతో వెలువడింది .1922లో సహాయ నిరాకరణ ఉద్యమంలో ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. తన జైలు జీవితానుభవాలను ' తొలకరి నవలలో పొందుపరచారు.నవరంగ సంప్రదాయ రీతిలో అడివి బాపిరాజు ఎన్నో చిత్రాలను చిత్రించారు. బాపి రాజు చిత్రించిన శబ్ద బ్రహ్మ అనే చిత్రం డెన్మార్కు ప్రదర్శనశాలలో ఉంది. భాగవత పురుషుడు, ఆనందతాండవం మొదలగుచిత్రాలుతి రువాన్?కూరు మ్యూజియంలో ఉన్నాయి. 1951లోఅప్పటి మద్రాసు ప్రభుత్వం కోరికపై సింహళంలోని సిగిరియా కుడ్య చిత్రాల ప్రతికృతులను చిత్రించారు. ఒకవైపు జాతీయోద్యమంలో పాల్గొనమని ప్రేరేపించే ఉడుకు నెత్తురు. మరోవైపు ప్రమోదకుమారఛటోపాధ్యాయ వంటి గురువు సమక్షంలో కుంచె పట్టమని ఉసిగొలిపే కళాకాంక్ష. బి.ఎల్ చదివినా చట్టాలూ సెక్షన్‌ల కంటే కథలూ వెతలే ఆయనను ఆకర్షించాయి.నారాయణరావు నవలతో ఆయన దాదాపుగా విశ్వనాథ 'వేయి పడగలు' సరసన నిలుచున్నారు. 'తుఫాను', 'కోణంగి' వంటి సాంఘిక నవలలు సరే. 'హిమబిందు' వంటి చారిత్రక నవలలవైపు కూడా దృష్టి సారించారు. ఆ దారిలో ఆయన చేసిన ఉత్కృష్ట రచన 'గోన గన్నారెడ్డి'. కాకతీయ పరిపాలనను నేపథ్యంగా తీసుకుని విశేష పరిశోధనతో మరుగున పడ్డ గాథను ముందుకు తెచ్చి తెలుగువారికి ఆయన ఇచ్చిన అద్భుతమైన వీరుడు గోన గన్నారెడ్డి. ఆయనకు చిరకీర్తి సంపాదించి పెట్టిన రచన. 'అంజలి', 'తరంగిణి', 'రాగమాలిక' వంటి కథాసంపుటాలు, 'తొలకరి', 'గోధూళి', 'శశికళ' వంటి కవితా సంపుటాలు,జలవర్ణ చిత్రాలు, తైలవర్ణ చిత్రాలు, 'కిన్నెరసాని'కి వేసిన బొమ్మలు... క్షణం విశ్రాంతి ఎరగక ఆయన సృజనలోకంలోమునిగితేలారు.ఆయన సెప్టెంబరు 22, 1952 న బాపిరాజు మరణించారు.

# ప్రమాద బారిన పడిన పేద కుటుంబానికి బీపీ నాయక్ ఆర్థిక చేయూత



**అక్షర విజేత తల్లాడ:**
స్థానిక మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఇటీవల ప్రమాదానికి గురైన బాదావత్ సైదులు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రమాదంలో సైదులు కంటికి గాయాలవ్వడం, కొంతమేరకు చూపు మందగించడం దురదృష్టకరమని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబానికి ఐదువేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తన కంటి చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ సైదా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, నాయకులు సురేష్, సూర్య, సుమన్, గోపి, తరుణ్, గోపి, ఉపేందర్ తదితర నాయకులు కార్యకర్తలు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుడి లడ్డు కైవసం చేసుకున్న అక్కి కుటుంబ సభ్యులు

## - ఘనంగా నవరాత్రులు నిర్వహించిన కమిటీ సభ్యులు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
ఇబ్రహింపట్నం కేంద్రంలో ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద గణనాథుని లడ్డూ భారీ ధర పలికింది. ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో గణనాథుని లడ్డూ వేలం పాటలో అక్కి కుటుంబ సభ్యులు, అక్కి మేనక అశోక్, అక్కి రాజేష్ లు 76,116 వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ లడ్డూను కైవసం చేసుకున్నందుకు కుటుంబసభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గణనాథుని లడ్డూను కైవసం చేసుకోవడం గణనాథుడి కృపగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# 55,000 వేల విలువగల దేశీదారు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

## - 15కార్టూన్ల దేశీ దారు 1500 సీసాల విలువ 55,000 వెలు గల దేశీదారు స్వాధీనం..



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి. శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ ఎస్ఐ వెంకటేష్ లు తమ సిబ్బందితో కలిసి కాగజ్‌నగర్ రూరల్ ఏరియా చరిగాం విలేజ్ లో నిషేధిత దేశీ దారు మద్యం ను పట్టుకోవడం జరిగింది సీఐ రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ రురాల్ ఏరియా లోనీ చరిగావ్ విలేజ్ లో జోరుగా దేశీదారు మద్యం విక్రయిస్తున్నారు అన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామని, ఈ దాడులలో చారిగం లోని పాత భడిన నిర్మానుష్య ప్రదేశంలో ఉన్న ఇళ్లను కేంద్రంగా చేసుకొని ముగ్గురూ వ్యక్తులు 01). డోర్లీ. మహేష్ తండ్రి రమేష్ (తిరందాజ్ బస్తి, కాగజ్ నగర్02). రీతిక్ రాజు వాల్కే తండ్రి రాజు వాల్కే, బల్లార్షా మహారాష్ట్ర.03). సంతోష్ దేవాజీ మడవి తండ్రి దేవాజీ మడవి, భల్లర్ష, మహారాష్ట్ర అక్కడి నుండి ఇతర ప్రదేశాలకు సరఫరా చేస్తున్నారు. వారిపై పక్క సమాచారస్త్రమేరకు ఆ ఇళ్ల పై దాడులు నిర్వియించి ఆ ముగ్గురిలో ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ఒక్కరూ పరారి లో ఉన్నారు వారి వద్ద నుండి 15 కార్టూన్లు 1500, 90 ఎమ్మెల్ బాటెల్స్ నిషేధిత దేశీ ధారు వాటి సుమారు విలువ 55,000 వేలు గాల మద్యం ను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి దేశీదారు మద్యం ను స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించి, వారపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు లోను కావద్దని, దేశీదారు గుడుంబా గంజాయి వంటి మత్తుపదార్థాలు అమ్మినా, తయారు చేసినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ హెచ్చరించారు ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది కానిస్టేబుల్ మధు రమేష్ లు పాల్గొన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

## ... నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



తెలంగాణలో అతిపెద్ద ప్రాచీన యూనివర్సిటి ఉస్మానియా యూనివర్సిటీని ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు సంపాధకులు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల కింద మంత్రిమండలి సమావేశంలో తీర్మానించిన అంశాలలో మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ పేర్లు పెట్టడం స్వాగతిస్తున్నామని కానీ తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చే పొట్టిశ్రీరాములు పేరు మార్పును రాష్ట్ర చేయాలనీ ప్రభుత్వం పునరాలోచన సూచించారు.ఎందుకంటే పొటిశ్రీరాములు ఒక రాష్ట్ర నాయకులు కాదని, పొట్టిశ్రీరాములు ఒక రాష్ట్ర నాయకులు కాదు జాతీయ నాయకులు స్వతంత్ర పోరాటంలో గాంధీతో కీలక పాత్ర పోషించిన వ్యక్తి,దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు దళితులను గుడులలోకి ప్రవేశింపచేయాలనీ నిరాహార దీక్ష చేసి మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రతేక ఆంధ్రరాష్ట్రము కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహొాన్నత వ్యక్తి అలాంటి జాతీయ నాయకుని పేరు మార్చడం అనేది స్వాతంత్ర సమరయోధులను, జాతీయ నాయకులను అవమానించడమే అవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తెలుగు వారి మనోభావాలు దెబ్బతినకుండా ఈ విషయంలో పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆస్తిత్వానికి ప్రతీకలైన జిల్లాల పేర్ల మార్పు పై నేను అసెంబ్లీలో ప్రస్థావించినట్లుగా హైదరాబాద్ ను భాగ్యనగర్ గా నిజామాబాదును ఇందూర్ గా, ఆదిలాబాద్ ను ఎదులాపురం మహబూబ్ నగర్ నుజిల్లాల పేర్ల మార్పు పై నేను అసెంబ్లిలో ప్రస్థావించినట్లుగా హైదరాబాద్ ను భాగ్యనగర్ గా నిజామాబాదును ఇందూర్ గా, ఆదిలాబాద్ ను ఎదులాపురం మహబూబ్ నగర్ ను పాలమూరు గా, మహబూబాబాద్ ను మానుకోట , వరంగల్ ను ఓరుగల్లు గా జిల్లాల పేర్ల మార్పు పై కూడా వెంటనే మంత్రిమండలి సమావేశం అయ్యి ఆమోదం తెలపాలని కోరారు. హైడ్రాబాద్ లో చెరువుల, కుంటలు, కబ్జాలను తొలిగించేందుకు చెపట్టిన హైడ్రాను నిజామాబాద్ లో అమలు చేస్తే స్వాగతిస్తామని అర్బన్ ఎమ్మెల్యే అన్నారు.

# సైన్సే మానవాళి అభివృద్ధికి మూలాధారం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



నేటి బాలలే రేపటి పౌరులు అని వారి గురించి ఆలోచించటం అంటేనే దేశ భవిష్యత్తు గురించి పట్టించుకోవటామని ఆ స్ఫూర్తితో ఇందూరు బాలోత్సవం పేరిట చదువుల పండగని నవంబర్ 8, 9 తేదీలలో మోపాల్ లోని ప్రెసిడెన్సి స్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఇందూరు బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జైనీ నెహ్రూ తెలిపారు .ఆదివారం నిజామాబాదులోని రెడ్ క్రాస్ సొసైటీ మీటింగ్ హాల్లో జరిగిన రిసెప్షన్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైన్సే మానవాళి అభివృద్ధికి మూలమని దానిని చిన్నప్పటినుంచే బోధించడం జరగాలని ఆమె అన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన తెలంగాణ బాలోత్సవ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ జీవితానికి చదువు చాలా ముఖ్యమే! కానీ పిల్లలు ఒత్తిడితో కష్టపడికాక ఇష్టపడి చదివే వాతావరణం కావాలి. వారి అభిరుచులను, శక్తులను, చైతన్యాన్ని, సృజనాత్మకతను ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలన్నారు. కుల, మత తారతమ్యాలకు అతీతంగా అంతా ఒకటనే భావన పెరగాలి. చిన్నారులలో ఇటువంటి విశాల భావాలు పెరగటానికి , సృజనాత్మకతను పెంపొందించడానికి, ఇందూరు బాలోత్సవం -పిల్లల జాతర తప్పక ఉపయోగపడుతుందనీ ఆయన అన్నారు. రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్ర రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణ కు సంబంధించి వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెన్సీ స్కూల్ ప్రధాన ఆచార్యులు పవన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ కార్యక్రమాన్ని తమ స్కూల్లో నిర్వహించటం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. కోశాధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఇందూరు బాలోత్సవాన్ని విజయవంతం చేయడానికి విద్యారంగా ప్రముఖులు ప్రైవేటు ప్రభుత్వ స్కూలు బాధ్యులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ తమ రెడ్ క్రాస్ సొసైటీ బాలోత్సవం విజయవంతానికి కృషి చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లోని విద్యార్థినీ విద్యార్థులను అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ యూనియన్ నాయకులు మదన్మోహన్ ఈవిల్ నారాయణ బన్సీలాల్ రాధాకృష్ణ మధుసూదన్ రావు వివిధ సబ్జెక్టుల ఎక్స్పెక్టివ్ టీచర్లు పాల్గొన్నారు. .

# ఉద్యమకారుల ఫ్యాక్టరీ పిడి ఎస్ యు .. ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పూర్వ, ప్రస్తుత విద్యార్థి మిత్రుల ఆత్మీయ సమ్మేళనం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ సభలో పి.డి.ఎస్.యు పూర్వ ప్రస్తుత విద్యార్థి మిత్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు పి.డి.ఎస్.యు సంస్థ నుండి వచ్చారన్నారు. అందుకే పి.డి.ఎస్.యు ఉద్యమకారుల ఫ్యాక్టరీ అన్నారు. పి.డి.ఎస్.యులో పనిచేసే విద్యార్థులు ఉద్యమాల్లోనే కాదు, చదువులోనూ చురుకుగా ఉంటారన్నారు. మతోన్మాదం, సామ్రాజ్యవాదం పెనవేసుకుని దేశాన్ని, దేశ ప్రజలను సంక్షోభంలోకి నెడుతున్న సందర్భంలో, పి డి ఎస్ యు చారిత్రక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. పి.డి.ఎస్.యు స్వర్ణోత్సవ సభలు అందుకు వేదిక కావాలన్నారు. సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే పి.డి.ఎస్.యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని పూర్వ, ప్రస్తుత విద్యార్థి మిత్రులు పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో అరుణోదయ, ప్రజా కళాకారులు సిర్ప లింగం తదితరులు పాటలు పాడి సమావేశాన్ని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు పూర్వ నాయకులు నర్సింలు, శివరాజు సాయికుమార్, రామ్మోహన్ రావు, రవీందర్, సుధాకర్, చంద్రశేఖర్, సుధారాణి, సంధ్యారాణి, సీతయ్య, సత్యనారాయణ, ప్రేమ్ సింగ్ అరవింద్, భాస్కర స్వామి, బషీర్, రాజు, అజయ్, బీక్ సింగ్, ప్రగతి, కల్పన, కుమార్, గంగారాం, గంగాధర్, నారాయణ, మరియు ప్రస్తుత పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్,,నజీ ర్,మహి పాల్,సృజన్,శివకుమార్,రాజేష్ బబిత్ రాజు,నాగేష్,భను,నవ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 26న ఎస్పీఎం కార్మికుల సమావేశం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఈనెల 26న జరిగే ఎస్పీఎం కార్మికుల సమావేశంను జయప్రదం చెయ్యండి అని సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సీఐటీయు ప్రధాన కార్యదర్శి కూషణ రాజన్న పిలుపునిచ్చారు. ఆదివారం కాగజ్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున ఎస్పీఎంలో జరిగే ఎన్నికల నేపథ్యంలో కాగజ్ నగర్కు రానున్నారని తెలిపారు. సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఇక నుండి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలోనే గ్రీవెన్స్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**



సిర్పూర్ నియోజకవర్గం ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రేపటి నుండి ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు వ్యయప్రయాసలు తగ్గించడంతో పాటు సత్వర సమస్యల పరిష్కారానికి వీలు ఉంటుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఇచ్చిన మాటను సిర్ఫూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నిలబెట్టుకున్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని అశోక్ కాలనీలో గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా దుర్ఘటనలో మరణించిన మున్సిపల్ బిల్ కలెక్టర్ లింగంపల్లి నాగేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదివారం పరామర్శించారు. వారికి ఇచ్చిన మాట ప్రకారందలక్ష రూపాయల చెక్కును వారి సతీమణి లక్ష్మికి అందజేయడం జరిగింది. అలాగే ఇన్సూరెన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరు చేస్తామన్నారు.



## ఎక్స్ సర్వీస్మెన్ అసోసియేషన్ త్రైమాసిక సమావేశం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ త్రైమాసిక సమావేశాన్ని ఆదివారం కాగజ్ నగర్ మండలం ఈస్గాంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. పలు అంశాలను చర్చించారు. స్తానిక రుద్ర ఆసుపత్రిలో అసోసియేషన్ సభ్యులకు చికిత్సలో 50% తగ్గింపు ఇస్తున్నారని, అలాగే ఎవరైనాదఎక్స్ ఆర్మీ సభ్యులు మృతి చెందితే తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు పేర్కొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 అండర్ -17 విభాగంలో ఆటల పోటీలు నిర్వహించారు.శనివారం జరిగిన అండర్ -14 బాలుర విభాగంలో వాలీబాల్ పోటీలో శివార్ వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. వారికీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూచిరెడ్డి పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల తో పాటు విద్యలోనూ రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.



## అరుదైన రక్తదాతాకు సలామం



**కోరుట్ల, అక్షర విజేత**
కోరుట్లపట్టణం లో నిండు గర్భిణీ ప్రసవ నిమిత్తం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉందని వైద్యులు తెలుపగా , గర్భిణీ కుటుంబ సభ్యులు చాలా అరుదుగా లభించే "ఓ" నెగెటివ్ రక్తం అవసరం ఉందనీ కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ సమాచారం అందించారు. దీంతో గ్రూపు సభ్యుడు మహ్మద్ హాఫీజ్ అలీ మెట్పల్లికి వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన అలీకి అమెర్ ఖాన్, రియాజుద్దీన్, గర్భిణీ కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు.

## తల్లిదండ్రులను ఆదుకోకపోతే స్థిరాస్తి జప్తు

### -జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

### -సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలు చేయబడును

**మంచిర్యాల, సెప్టెంబర్ 22, ( తెలంగాణ ఎక్స్ ప్రెస్):-**
నవ మాసాలు మోసి చిన్నప్పటి నుండి వయసు వచ్చేవరకు అల్లారి ముద్దుగా పెంచి చివరికి వివాహం చేసిన అనంతరం తల్లిదండ్రులను పట్టించుకోకపోవుతున్న యువకులపై సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలుచేయబడునాని జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ టీ ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా వారసత్వపు ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేస్తున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేస్తూ కేసులు నమోదు చేయబడునని, కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోతున్న ఈ సమయంలో ఈ చట్టాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కొద్ది రోజుల క్రితం ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన మామిడి శెట్టి చిన్న మల్లయ్య కు ఇద్దరు కుమారులు ఉండగా మల్లయ్య కు సంబంధించిన వ్యవసాయ భూమిని కొడుకుల అక్రమంగా పట్టా చేయించుకుని తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో చిన్న మల్లయ్య మండలంలోని రెవెన్యూ అధికారులను సంప్రదించారు. ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ విచారణ జరిపించగా అక్రమం చేసుకోవడం నిర్ధారణ కావడంతో టీఎస్, పిఓటి 1977 యాక్ట్ ప్రకారం తిరిగి భూమిని మల్లయ్య చెందే విధంగా నిర్ణయం తీసుకోవడంతో పాటు 2007 సీనియర్ పౌరుల పోషణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల పోసిన భారం తీసుకోవాలని ఆయన కుమారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇదే క్రమంలో వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన గొడిశాల సమ్మక్క భర్త రాజయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందగా ఆమెకున్న ఇద్దరు కుమారులు పట్టించుకోకపోవడంతో దీనిపై సైతం విచారణ జరిపించి ఇద్దరు కుమారులు తల్లి పోషణ చూసుకోవాలని ఆదేశించడంతో పాటు ఖర్చులు నిమిత్తం ప్రతి నెల 2000 రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది. జిల్లాలో అధికారులు తీసుకున్న చర్యలపట్ల వృద్ధులలో సంతోషం కనిపిస్తున్నది. వృద్ధులకు ఎవరైనా కొడుకులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఏ స్ పీ భైంసాకి ఘన సన్మానం



**భైంసాఅక్షర విజేత**
భైంసా.మండలము. కేంద్రం లోని భైంసా డివిజన్ ఏ ఎస్ పీ ని. మరియూ భైంసా. టౌన్.సి ఐ రాజారెడ్డి.కలిసిన సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ ఈ రోజు భైంసా డివిజన్ ఏ ఎస్ పీ అవినాష్ ని సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ కలవడం జరిగింది.గత 15 సంవత్సరాల నుండి చేసిన సేవా కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది. అలాగే ముధోల్ నియోజకవర్గం లో చేసిన సేవలు గురించి వివరించడం జరిగింది. ఇట్టి సేవలను గుర్తించిన ఏఎస్పీ సమంతా ఫౌండేషన్ సమత సుదర్శన్ ని అభినందించడం జరిగింది అలాగే ఫౌండేష న్ చైర్మన్ ఏఎస్పీ ని సన్మానించడం జరిగింది పోలీస్ సిబ్బంది తరపున సమతా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్ మరియూ.బీమ్ ఆర్మీ సెక్రెటరీ. సాహెబ్రావ్ ని అభినందించడం జరిగింది.

## జిల్లా పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఏరియాను సందర్శించిన

### - స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్

**మంచిర్యాల, అక్షర విజేత**
మంచిర్యాల జిల్లా పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఏరియాను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ లు సందర్శించారు. ఆదివారం మంచిర్యాల నియోజకవర్గం స్థానిక మున్సిపాలిటీ సమీపంలో ఉన్న మార్కెట్ ఏరియా లలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటిం చారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లా డి ప్రజలకు ఇబ్బంది లేకుండా పలు సూచనలు చేశారు.. మార్కెట్ ఏరియాలో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. కూరగా యల మార్కెట్ ల గుండా ఫోర్ వీలర్ వాహనాలు రాకుండా చూడాలని అధికారులతో అన్నారు. కూరగాయల మార్కెట్ అభివృద్ధికి కృషి చేయడం, ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూరగాయల

## లంభోదరుడికి వీడ్కోలు పలికిన

## శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ సభ్యులు

- గణనాథుడి లడ్డు కైవసం చేసుకున్న గూడెపు ఆంజనేయులు ముదిరాజ్...

- ప్రత్యేక పూజలు చేసిన పూల నాగరాజు ముదిరాజ్...





**ఘట్కేసర్,అక్షర విజేత**
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు పూజలు అందుకొని నిమజ్జనానికి బయలుదేరుతున్న శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ వారి గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరుతూ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలోగల రైన్ గూడెం బస్తిలో గల శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 16 వ రోజు సాయంత్రం పూజలు ముగించుకొని లడ్డు వేలంపాట అనంతరం కనుల పండుగగా నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా లడ్డు వేలంపాటలో లడ్డును గూడెపు ఆంజనేయులు ముదిరాజ్ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లు నిర్వహిస్తున్నారని. విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.విగ్నేశ్వరుడి ఆశీస్సులతో లడ్డు తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇలాగే ప్రతీ సంవత్సరం వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించాలని వారికి శక్తిని ఇవ్వాలని ఆ దేవదేవుడిని వేడుకున్నాను అన్నారు . ఈ మేరకు సాయసహకారాలు అందించిన దాతలను ,బస్తీ పెద్దలను,వివిధ కులసంఘాల నాయకులను, యువజన సంఘాల నాయకులను మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు...

## ఇప్పపువ్వు లడ్డుతో రక్తహీనతను అరికట్టవచ్చు

- -చిరు ధాన్యాలపై దృష్టి సారించాలి
- -సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి
- -గిరిజన పోషణ మిత్ర కార్యక్రమంలో మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్








**మంచిర్యాల,అక్షర విజేత**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ఎస్టీ నియోజకవర్గంలోని ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో రక్తహీనతతో అనేకమంది ఆదివాసీలు బాధపడుతున్నారని, న్యూట్రిషన్ కలిగిన ఆహారాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన పోషణ మిత్ర కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో కలసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆహార లోపాలతో రక్తహీనత ఏర్పడుతుందని అన్నారు. ఐటీడిఏ పిఓ ఆశ్రమ పాఠశాలలో పోషణ మిత్ర కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి గిరిజన పాఠశాలలో చేపట్టేలా మంత్రి సీతక్క చర్యలు చేపట్టాలని కోరారు. అంతరించిపోతున్న చిరు ధాన్యాలను మళ్లీ ఉత్పత్తి చేసే రైతులు చర్యలు చేపట్టాలన్నారు. వాణిజ్య పంటలపై మొగ్గు చూపకుండా ఉండాలన్నారు. రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతుందని, ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచనలు చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. నాసిరకం భోజనాన్ని అందిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని పిఓను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలతో పాటు రక్తహీనత గల వారికి ఇప్పపువ్వు లడ్డూలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ట్రైకార్ కార్పోరేషన్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లును త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పిఓకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండేవిట్టల్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడిఏ పిఓ, సబ్ కలెక్టర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం ముదిరాజ్‌లు పోరాడాలి

### - జాతీయ ముదిరాజ్ కార్యదర్శి కాసాని వీరేశం



**చెగుంటఅక్షర విజేత**
రాజ్యాధికారం కోసం ముదిరాజ్ లు పోరాడాలని ఎన్నో శతాబ్దాలుగా ముదిరాజ్ లు ఆర్థిక సామాజిక విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని ఇదే సమయంలో అందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లి పోరాటం చేయాలని జాతీయ ముదిరాజ్ కార్యదర్శి కాసాని వీరేశం అన్నారు.ఆయన రామాయంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ చైతన్య మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మెదక్ జిల్లా మారుమూలల నుండి పెద్ద ఎత్తున ముదిరాజ్ లు హాజరై మెదక్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద కాసాని వీరేశం కు బ్యాండ్ మేళాలతో పూలతో అతనికి ముదిరాజ్ లు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ముదిరాజ్ జెండా గద్దె వద్ద ముదిరాజ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ వాహనాలతో ముదిరాజ్ లు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభాస్థలి వినాయక ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు.ఎలాంటి జీవనోపాదులు సదుపాయాలు లేక వ్యవసాయం కూడా అంతగా లేక కూలినాలి అసంఘటిత కార్మికులుగా ముదిరాజ్ లు వెనుకబడి పోతున్నారని ఆయన అన్నారు.తెలంగాణలో 50 లక్షల పైగా ఉన్న ముదిరాజ్ లకు ఎలాంటి రాజకీయ గుర్తింపు లేకపోవడం చట్టసభల్లో కనీసం ఒక్క శాతం కూడా అధికారం అందకపోవడం విచారకరమన్నారు.ముందుగా ముదిరాజులకు రిజర్వేషన్ కావాలని ఆయన డిమాండ్ చేశారు.ఇందుకోసం ఉద్యోగం విద్య డి గ్రూప్ నుండి ముదిరాజులను ఏ గ్రూపుకు మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ కోసమే ముదిరాజులంతా సంఘటితం కావాలని ఆయన కోరారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఏ గ్రూపులోకి మారిన ముదిరాజ్ లను కుట్రపూరితంగానే మళ్లీ మార్చడం పట్ల కాసాని జ్ఞానేశ్వర్ తన సొంత ఖర్చులతో కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కోర్టులో ఉన్న కేసు త్వరలోనే తమకు అనుకూలంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.దీనికి అనుకూలంగా ముదిరాజ్ సంఘాలు తెలంగాణ మొత్తంలో ఏకగ్రీవ తీర్మానాలు చేయాలని కోరారు.ఏ జీవనాధారాలు లేని ముదిరాజ్ లకు మత్స్య కార్మిక జీవనాన్ని సొసైటీల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు కూడా జనాభా ప్రాతిపదికన ప్రకారం ముదిరాజ్ లకు రిజర్వ్ స్థానాలు ఏర్పాటు చేయాలని జెండాలు మోయడం కన్నా జెండాలు పట్టి ముదిరాజ్ లు ముందుకెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పుట్టి రాజు,మెదక్ జిల్లా అధ్యక్షులు సహానదేవ్, ముదిరాజ్ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర జగదీశ్వర్ ప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ,ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తప్ప కుమార్,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీమతి కోట్ల పుష్పలత మత్స్యకార సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు తలారి బిక్షపతి,ముదిరాజ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిళా అధ్యక్షురాలు గడ్డమీది సుజాత,ముదిరాజ్ హైకోర్టు అడ్వకేట్ పాండు, ముదిరాజ్ హైకోర్టు అడ్వకేట్ వినోద్,మనోహరాబాద్ ఎంపీపీ జిల్లా యువజన అధ్యక్షులు పురం రవి,విద్యార్థి నాయకులు అల్లూరి జగన్, పోచమ్మల సిద్ధిరాములు, దేవుని నర్సింలు,భూమా రమేష్ అక్కల మల్లేశం,బండి ఆనంద్,దేవుని సర్వయ్య చిలుక రామాకాంత్,పోచమ్మల గణేష్, రెడ్డబోయిన నరేష్ వివిధ మండలాల గ్రామాల ముదిరాజ్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,మహిళలు ముదిరాజ్ యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల

**జరిగిన కథ :**

నాట్యం నేర్చుకోవాలన్న ఆసక్తితో కంకుభట్టు గురుకులం దగ్గరికి వస్తున్న యువతి.. మువ్వ. ఆమెను కలిసిన జాయపుడు.. తాను అనుమకొండ నుంచి వచ్చిన నాట్యాచార్యుడిననీ, నాట్యం నేర్పిస్తాననీ చెప్పాడు. కంకుభట్టు గురుకులంలోని వాళ్లకంటే గొప్ప నాట్యకారిణిగా తీర్చిదిద్దుతానని చెప్పి, శిక్షణ కూడా మొదలుపెట్టేశాడు. అలా మాసంరోజులు గడిచాయి. ఓ రోజు ఊహించని సంఘటన జరిగింది. శిక్షణ ఇవ్వడానికి జాయపుడు రేవు దగ్గరికి రాగా.. అక్కడ మువ్వ లేదు. అప్పుడే తాటిపొదల చాటునుంచి ముందుకు వచ్చాడు ఆమె భర్త కపిలేశ. వెనకే మరికొందరు కూడా కపిలేశ పక్కకొచ్చారు.

బలప్రదర్శన కాబోలు.. మౌనం గొప్ప బలం కూడా. జాయపుడు ముఖాన కించిత్ భయం తెచ్చి పెట్టుకున్నాడు. "నిన్ను నూసుకుని నాపెళ్లాం నాపక్కలోకి రాడం లేదు. నిన్ను పాతేస్తే అది దారికొస్తది! దానికి సెప్పు. లేపోతే నిన్ను.." అంటూ క్రోధంతో పిడికిళ్లు బిగించి.. గుంజకు కట్టిన దేవుడి విగ్రహాన్ని ఒక్కదెబ్బ వేశాడు. విగ్రహం విరిగి ముక్కచెక్కలవ్వగా.. ఆ గుంజ కదిలి నిలబడింది. అతని మిత్రులంతా వికటాట్టహాసం చేశారు. అర్థమయ్యేలా చెప్పినట్లు సంతోషిస్తూ వెళ్లిపోయింది కపిలేశ బృందం. కారణం.. జాయపుడు ఇప్పుడు శరీరమంతా భయంతో వణికించాడు!ఈరోజు ఉదయం నుంచి వాతావరణం వినూత్నంగా హడావుడిగా ఉంది. బాగా దట్టంగా పట్టిన నల్లని మబ్బులు ఆకాశంలో ఉరుకులు పరుగులు పెడుతుంటే.. ఉరుములు, మెరుపులు నిరంతరం శబ్దాలు చేస్తుంటే.. ప్రకృతి పిచ్చెక్కినట్లు ఊగిపోతున్నది.చిన్నచినుకులు మనిషిని తడుపుతుంటే.. పెద్ద చినుకులు మీదికొచ్చి చెళ్లున కొడుతున్నాయి. చలిగాలి నృత్తమాడుతూ కృష్ణానదిని, తూర్పు సముద్రాన్నే కాదు.. దారులపై పోతున్న మనుషుల నెత్తిమీది బుట్టలను, గడ్డిమోపులను సైతం పడవేస్తున్నది. ఎడ్లబళ్లను, గుర్రాలను కూడా కదలనివ్వక చుట్టేసి ఊపివేస్తున్నది. మేకలు, కోళ్లు, కుక్కల అరుపులు పెరిగాయి.సముద్రతీరపు వాతావరణం తెలియని జాయపుడు.. ఆ బీభత్స వాతావరణంలోనే రోజూ వచ్చే సమయానికే నంగెగడ్డరేవుకు చేరాడు. రేవంతా అల్లకల్లోలంగా ఉంది. రేవు ప్రయాణికులు కళ్లపై చేయిపెట్టి ఆకాశం వంక చూస్తూ.. 'పడవ ఎక్కాలా.. వద్దా!?' అన్న సందిగ్ధంలో ఆందోళనగా చర్చించుకుంటున్నారు. ముందే తెలిసినట్లు వాణిజ్య పడవల రేవు అప్పటికే మూసేసి ఉంది.గుంజవద్ద.. విరిగి పడిఉన్న విగ్రహం ముక్కచెక్కల ముందు ఇసుకగుట్టపై కూర్చుని ఉంది మువ్వ. ఎదురుగా ఇసుకను మరోగుట్ట చేసి దానిపై చిన్న గోపాలుడు.. శిఖిపింఛ మౌళి.. కొత్త దారుశిల్పం నిలబెట్టింది. బుగ్గలపై చేతులుంచుకుని ఆ గోపాలుణ్నే తదేకంగా చూస్తున్నది. జాయపుణ్ని చూడగానే లేచి అతణ్ని నఖశిఖ పర్యంతం పరిశీలనగా చూసింది కంగారుగా.

"సామీ.. నీకేమీ దెబ్బలు తగల్లేదుగా!". నవ్వి అన్నాడు..

"మీ ఆయన మంచివాడు". ఆమె నల్లని ముఖం మ్లానమైంది.

"ఆడు.. ఆడు నన్ను శానా బాధపెడతన్నాడు. నాట్టెం నేర్చుకోవద్దని!".

"అలా అనలేదే.." చటుక్కున అన్నాడు.

ఏం చెప్పాలో ఆమెకు తెలియడంలేదు. ఎలా అడగాలో జాయపునికి తెలియడంలేదు.

'పక్కలోకి రావడంలేదు!' అని ఓ మొగుడు చెప్పడం.. నిజంగా పెద్దసమస్యే అనిపించింది జాయపునికి."సరే.. మీరు భార్యాభర్తలు కదా.. ఏమిటి మీమధ్య గొడవ?". తలవాల్చింది మువ్వ. తర్వాత మెల్లగా అన్నది.."ఆడికి పిల్లలు కావాల. నాకేమో నా గోపయ్యే సాలు!".

ఏమిటి ఈమె చెబుతున్నది?! పెళ్లి అయిన స్త్రీ.. భార్య విధులు నిర్వహించకుండా దేవుడే చాలు అనడం.. ఈ మధురభక్తిలో శృంగారభావనలు కూడా మిళితమై తెలిసీతెలియని అలౌకిక ఆనందాంబుధిలో మునిగి తేలుతున్నప్పుడు భర్త, శారీరక శృంగారం లాంటివి తుచ్ఛమైనవిగా భావించడం.. మువ్వ కూడా అలాంటి అలౌకిక స్థితిలో ఉన్నదా!? అందులోనే శృంగారానుభూతులను పొందుతున్నదా?రానురానూ మబ్బులు దట్టంగా కమ్ముతూ ఏమీ కనిపించడం లేదు. గాలి వేగానికి ఇసుకరేణువులు కళ్లలో పడుతున్నాయి. రాబోయే ముప్పును గుర్తించిన మువ్వ హఠాత్తుగా అన్నది."సామీ కదులు.. రేవు పోటు పెరుగుతాంది. ఉప్పెన వచ్చేటట్టుంది. ఉప్పెనొస్తే రేవు మనల్ని మింగేస్తది. పద పద.. దూకు.." అంటూనే, పోయి రేవులో దూకేసింది. జాయపుడు కూడా రేవులోకి పరిగెత్తి చేతులు చాచి ఈత కొట్టసాగాడు. క్షణక్షణానికీ కృష్ణమ్మ ఉగ్రరూపం దాలుస్తున్నది. వచ్చినప్పుడు మోకాళ్ల లోతున్న రేవు.. ఇప్పుడు మనిషి మొత్తం మునిగేంతగా పెరిగిపోయింది. నీళ్లు సుళ్లు తిరుగుతూ.. వింతగా గర్జిస్తూ.. వేగాతివేగంగా ప్రవహిస్తూ పోతున్నాయి. ఎక్కడో పుట్టిన కృష్ణమ్మ.. ప్రవాహమార్గంలోని రాజ్యాలను అనురాగంతో అన్నపూర్ణగా.. ఆవేశంతో శ్మశానంగా మారుస్తుంటుంది. వర్షకాలంలో ముసురుపట్టినవేళ ఊరూవాడా ఏకంచేస్తూ బీభత్సం సృష్టిస్తుంది. ఇది ప్రతిఏటా ఉండేదే. ఎవరైనా ఆ మహాతల్లి తీవ్రతకు తలవొగ్గాల్సిందే కానీ, ఎదిరించి నిలబడలేరు.

మరోపక్క తూర్పు సముద్రుడు. ఆయన కూడా పర్వతస్థాయి మహానౌకలను అలవోగ్గా తీసుకుపోతాడు. తీసుకువస్తాడు. తిక్కరేగితే వాయుగుండాలు, బడబాగ్నులు, తుఫానులు, సునామీలు.. ఒకటేమిటి బతుకుల్ని వల్లకాడు చేసేస్తాడు. అనుమకొండలో పెరిగిన జాయపునికి.. కృష్ణమ్మ, సముద్రునితో సంగమించే ద్వీపరాజ్యంలోని ప్రకృతి మంచిచెడ్డలు తెలియవు. వరద, ఉప్పెన.. విన్నమాటలే కానీ, ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాడు.ఈత కంటే మహావేగంతో కృష్ణమ్మ ఇద్దరిని లాక్కుపోతున్నది. లిప్తల కాలంలోనే మువ్వ, జాయపుడు ఎడమైపోయారు. ఇద్దరికి మధ్య కొమ్మలు, చెట్లు.. గడ్డీ గాదం, గేదెలు, దూడలు, ఆవులు, కడవలు, బిందెలు.. సుళ్లు తిరుగుతూ మునిగి తేలుతూ సాగిపోతున్నాయి.అదిగదిగో.. ఏదో గుడిసె తేలుతూ పోతున్నది. గుండెలు గుభిల్లుమంటున్నాయి జాయపునికి. ఈత చాతకావడంలేదు. శరీరం అదుపుతప్పి ఎండు చెక్కముక్కలా సుళ్లు తిరుగుతూ పోతున్నది. పైన వర్షం మరింత పెరిగింది. కింద నీటి ఉరవడి తీవ్రస్వరంతో గర్జిస్తూ పెరుగుతున్నది.చీకటి కూడా భయంతో కళ్లు మూసుకున్నట్లు.. కళ్లున్నా లేనట్లే!కృష్ణమ్మ అడ్డమొచ్చిన వాటినల్లా తనలోకి గుంజుకుంటూ.. ముంచుకుంటూ మహా ఉగ్రంగా పూనకం పట్టినట్లు ఊగిపోతూ.. మహావేగంతో సాగిపోతున్నది. ఆ ఉరవడిని జాయపుడు తట్టుకోలేక పోతున్నాడు. మరికాసేపటికి నియంత్రణ తప్పిన శరీరం ఉరవడిలో గడ్డిపోచలా ఎటు పోతున్నదో తెలియకుండా పోతున్నది. అప్పుడప్పుడూ గుండెలు అదిరే ఉరుములు.. ఆకాశం పగిలినట్లు మెరుపులు.. ఆ మెరుపుల్లో కళ్లముందు నీటిలో పోతూ చేతికి తగిలే పాములు, ఏనుగులు, గుర్రాలు, ఎద్దు, బళ్లు, చెట్లు, చేమలు.. మానవ కళేబరాలో సజీవాలో తెలియడం లేదు.

మువ్వ.. ముందు ఎటుపోయిందో తెలియదు. అలా పోయిపోయి ఓ పెద్దకొమ్మకు తగిలి ఆగాడు. ఆ కొమ్మను గట్టిగా పట్టుకున్నాడు. దాంతో



కాస్త ఆగాడు. మరి జారకుండా ఆ కొమ్మను పట్టుకుని అలాగే ఉన్నాడు. గంట.. రెండు.. మూడు గంటలు. మహావాహిని అలా సాగిపోతూనే ఉన్నది. ఉన్నట్టుండి ఓ పెద్ద మెరుపు. మరి లిప్తకాలం తర్వాత పెద్ద ఉరుము. ఆ మెరుపులో చూశాడు. మరో లిప్తకాలంలో గుర్తించాడు.. దూరంగా ఓ తాడిమట్టను పట్టుకుని ఓ మనిషి.. ఓ ఆడ మనిషి! ఆమెను గుర్తించి పెనుకేక పెట్టాడు.. ఆమె మువ్వ!!ఆమె ఓ తాడిచెట్టు మట్టలమధ్య వటపత్రశాయిలా కనిపిస్తున్నది. కళ్లు మూసుకుని ఉంది. జాయపునిలో సందేహం నరనరానా పాకింది. ఆమె బతికే ఉందా!?.. పక్కగా సాగిపోతున్న కళేబరాల్లా కళేబరమా!?.. అలా నీటిలో కళ్లు మూసుకుని తాటిమట్టతో పాటు ఊగుతున్నదామె. తన పరిస్థితి కూడా అంతే. వందల ఏనుగులు కలిసికట్టుగా వచ్చినా నియంత్రించగల తను.. ఈ నీటి ఉధృతిలో తన శరీరాన్నే తను నియంత్రించుకోలేక పోతున్నాడు. కానీ, బతికి ఉన్నదో లేదో తెలియని మువ్వ వైపు వెళ్లాలి.. ఆమెను రక్షించాలి.మహావీరుడైన జాయపుడు స్పృహ కోల్పోలేదు. ధైర్యం వీడలేదు. చురుకు తగ్గలేదు. కానీ, ఏమీ చేయలేని నిస్సహాయత. ఆ చీకటిలోనే కాస్త కాళ్లు కదిలించాడు. అంతే.. చటుక్కున శరీరం ఆ చెట్టును వదిలివేసింది. జారి మళ్లీ ఏటో కొట్టుకుపోతున్నాడు. ఈసారి శరీరం మరింత వేగంగా.. అంటే పల్లం వైపు.. ఏ లోయలోకో జారిపోతున్నట్లు.. మళ్లీ ఏదో కాళ్లకు తగలడంతో కాస్త నిలబడ్డాడు. ఊపిరి పీల్చుకున్నాడు. కాళ్ల కింద ఏదో గట్టిగా.. నిలబడటానికి దానిని మరింత గట్టిగా తొక్కాడు. అదేదో పెటపెటా విరుగుతున్నది. గుర్తించాడు. అవి ఇంటిపై కప్పిన పెంకులు. కాలి గట్టితనానికి విరుగుతున్నాయి. తనొక ఇంటి పైకప్పుపై నిలబడి ఉన్నానని అప్పుడు గుర్తించాడు.మీదుగా ఓ పడవ.. ఓ మహావృక్షం.. విరిగిన రెమ్మలు.. ఏవో జంతువులు.. శవాలో.. సజీవాలో.. ఏనుగులు, గుర్రాలు, చిరుత, దుప్పి, ఎలుగుబంటి, కుక్కలో కోళ్లో.. అలా పోతూనే ఉండగా.. కాళ్ల మధ్య ఏదో పాకినట్లు.. పాము.. పాము కాదు కదా అనుకునేటప్పటికి, అదేదో కరచినట్లు.. ఏదో మగత! తర్వాత ఏమీ తెలియదు. మరికాసేపటికి మెలకువ వచ్చింది. తడిసిన కళ్లు మండుతున్నాయి. మువ్వ అక్కడే ఉన్నట్లు ఓ మెరుపు తెలియజెప్పింది.ఓ ముళ్లకంప పోతూపోతూ అతని పక్కనే ఆగింది. ఆగిన ముళ్లకంప నీటి ఉరవడికి శరీరానికి గుచ్చుకుంటున్నది. ఒళ్లంతా ముళ్లు చేసిన గాయాలతో రక్తం.. పళ్ల బిగువున నొప్పి భరిస్తున్నాడు. అప్పుడొచ్చి ఆగింది కళ్లముందు ఓ చిన్ని కర్రముక్క. చీకటిలోనే తడిమి దానిని అందుకున్నాడు. మెరుపు వెలుగులో గుర్తించాడు.. అది గోపయ్య బొమ్మ. మువ్వ చేతిలో పట్టుకుని ముద్దులతో పూజించుకునే దేవతామూర్తి.వెయ్యి ఏనుగుల బలమేదో శరీరమంతా జరజరా పాకింది. ఆ బొమ్మను చేతపట్టి నీట్లో గట్టిగా కొట్టాడు. మంత్రించినట్లు అక్కడొక ఏనుగు కళేబరం పైకి తేలింది. లాఘవంగా దాని తొండాన్ని పట్టుకుని పర్వతంలా ఉన్న దాని పొట్ట పైకెక్కాడు. అది మళ్లీ నీటిలో వేగంగా ముందుకు జారింది. బొమ్మను నడబంధంలో దోపి ఏనుగు దంతాలను గట్టిగా పట్టుకున్నాడు. నీటి వేగంతో అది జారిపోతున్నది.ఏనుగు కళేబరంపై పోతూనే.. ఒక్కసారి నడికట్టులో ఉన్న గోపయ్య బొమ్మను తాకాడు. మరుక్షణం ఆ కళేబరం మరోవైపు తిరిగి ఓ పెద్దచెట్టును తాకింది. ఆ వేగానికి జాయపుని చేతులు పట్టుతప్పి.. ఏనుగు కళేబరాన్ని వదిలేశాయి. అది సర్రున జారిపోగా.. జాయపుడు గబుక్కున ఆ చెట్టును వాటేసుకున్నాడు. పట్టు దొరికింది.ప్రత్యూష వేళ కాబోలు.. వెలుగురేఖల కాంతి మసగ్గా ప్రపంచాన్ని చూపిస్తున్నది. ఎటు చూసినా నీళ్లే! ఊర్లన్నీ మునిగిపోయి తూర్పుసముద్రం దగ్గరికొచ్చినట్లు కనుచూపుమేరా నీళ్లే.. నీళ్లు! వరద మళ్లీ పెరిగి అతన్ని ముంచెత్తి పైకి లేపగా.. చెట్టుపైకి చేరాడు.ఊహాతీతం.. మువ్వ అక్కడే ఉంది! జాయపుడిప్పుడు మువ్వ చిక్కుకున్న చెట్టుపైకే చేరాడు. గోపయ్య బొమ్మతీసి ఆమె చేతిలో పెట్టాడు. తన చేయికూడా కలిపి పట్టుకున్నాడు. లేకుంటే ఇద్దరూ జారిపడి కొట్టుకుపోయేవారే. ఆమె ముక్కువద్ద వేలు పెట్టి చూశాడు.హమ్మయ్య.. ప్రాణాలున్నాయి!! అంతటి విహ్వలతలోనూ చిన్నపాటి సంతసం. ఆమెను ఒడిలోకి మరింతగా పొదవుకున్నాడు. ప్రత్యూషం పలుచగా పైకి పాకుతున్నది. కృష్ణమ్మ ఉగ్రం మెల్లగా తగ్గుతున్నది. బాలభానుడు భయం భయంగా మేఘాలను అడ్డుపెట్టుకుని పైకి వస్తున్నాడు. ఆ తొలిసంజెలో అందమైన కృష్ణాతీరం చూడరానంత అసహ్యంగా.. ఊహించలేనంత బీభత్సంగా ఉంది. కనిపించినంతమేరా చూస్తూ.. కిందికి చూసి మూర్ఛపోయినట్లు కొయ్యబారిపోయాడు జాయపుడు. ఇప్పుడు జాయపుడు, మువ్వ ఉన్నచెట్టు ఆకాశానికి ఎదిగిన తాడిచెట్టు. పిచ్చికేక పెట్టాడు భయంతో వణికిపోతూ. చటుక్కున కదిలింది మువ్వ.

(సశేషం)

**మత్తి భానుమూర్తి 99893 71284**


# వేదం చదివిన రాక్షసుడు

ధారానగరానికి వెళ్తున్న ఏడుగురు మిత్రుల కథ ఇది. ముగ్గురు ఇప్పటికే ఆ నగరం చేరుకున్నారు. నాలుగోవాడైన కుచుమారుడు గొప్ప సిద్ధుడయ్యాడు. తన విద్య ప్రభావంతో పురందరపురాన్ని ఏలే సరస్వతిని పెళ్లి చేసుకోవాల్సి ఉంది. కానీ, మోసానికి బలయ్యాడు. బెస్తవారి వల్ల ప్రాణాలు దక్కించుకున్నాడు. అయిదోవాడైన గోనర్దీయుడు అతణ్ని కలుసుకున్నాడు.

**"అయ్యో!....**ఇలా చిక్కిపోయావేంటి?! అయినా మిత్రమా! నువ్వేమిటీ.. ఈ బెస్తవాళ్లతో కలిసి నావల మీద పనిచేయడం ఏమిటి?! నువ్వేమో సరస్వతిని పెళ్లాడబోతున్నావని తెలిసి, నిన్ను కలుసుకోవడానికే ఇక్కడికి వస్తున్నాను. ఆ వార్త నిజం కాదా?! అసలేం జరిగింది" అని ఆదుర్దాగా ప్రశ్నించాడు గోనర్దీయుడు.అప్పుడు కుచుమారుడు జరిగిన సంగతులన్నీ తన మిత్రునితో పూసగుచ్చినట్లు చెప్పాడు."నన్ను బతికించడానికి ఆ పల్లె బెస్తవారు పడిన శ్రమను మరిచిపోలేను. పాపం.. వారు అప్పులపాలై మరీ నాకు వైద్యం చేయించారు. మరో జన్మ ఎత్తినా వారి రుణం తీర్చలేను" అన్నాడు ఆఖరుగా.అంతా విన్న గోనర్దీయుడు ఒక్కసారి మిత్రుణ్ని కౌగిలించుకుని.."అయ్యయ్యో! ఎంత ప్రమాదం తప్పిపోయింది?! ఆ పల్లెవాళ్లు నిజంగా మనకు ప్రాతఃస్మరణీయులు. వారినిలా తీసుకురా! వాళ్ల ఇళ్లన్నీ బంగారు మయం చేస్తా" అన్నాడు. అంతలోనే మళ్లీ.."ఆ శంబరుడెక్కడ ఉన్నాడు?! నిన్ను చంపబోయిన ఆ కృతఘ్నుడిని నా కత్తికి ఎరవేస్తాను" అని హుంకరించాడు. కుచుమారుడు అతణ్ని వారించి.."మిత్రమా! నేను బతికే ఉన్నాను కదా! ఊరడిల్లు. ఆ శంబరుణ్ని కాలమే శిక్షించగలదు. వాని తండ్రి చేసిన సహాయాన్ని పొందిన విశ్వాసంతోనే వాణ్ని విడిచిపెట్టాను. లేకుంటే నా మంత్రశక్తితోనే వాణ్ని శిక్షించి ఉండేవాణ్ని" అని సర్దిచెప్పాడు."మిత్రమా! నువ్వు పడిన కష్టాలు వింటుంటే నాకు దుఃఖం ఆగలేదు. దుర్జనులను చేరనిస్తే విపత్తు కలగక మానదు. ఆ శంబరుడు నిన్నిలా పరాభవించి, తానే కుచుమారుడినని ప్రకటించుకున్నాడు కాబోలు. అయ్యో! తొందరపడి.. తెలియక సరస్వతి వాణ్నే పెళ్లాడదు కదా!! నువ్వు చెప్పిన మాటలను బట్టి ఆమె చాలా ప్రజ్ఞావంతురాలని తెలుస్తున్నది. మళ్లీ పరీక్షించకుండా పెళ్లాడదు. సరే.. ఇంతకూ దైవసంకల్పం ఎలా ఉంటే అలా జరుగుతుంది" అన్నాడు గోనర్దీయుడు."అది సరే మిత్రమా! నీ కథ చెప్పనే లేదు. నువ్వీ రాజ్యాన్ని ఎలా సంపాదించావు?" అని ప్రశ్నించాడు కుచుమారుడు.గోనర్దీయుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు."మిత్రమా! నేను ముందుగా కాశీ నుంచి మా స్వగ్రామానికి వెళ్లాను. అక్కణ్నుంచి ధారానగరం బయల్దేరాను. నీకు తెలుసు కదా.. నాకు మొదటినుంచి అడవులంటే భయం. కానీ, ప్రయాణంలో అనేక అడవులు దాటక తప్పలేదు. నాకు తోడుగా ఎవరూ లేరు. అరచేతిలో ప్రాణాలు పట్టుకుని ఎలాగో నడుస్తున్నాను.ఒకనాడు చీకటిపడే సమయానికి ఒక రావిచెట్టు కిందికి చేరుకున్నాను. ఆ రావిచెట్టునే భగవంతునిగా ఎంచి.. రాత్రంతా ధ్యానంలో గడప సాగాను. కారుచీకట్లు కమ్మి, దాదాపు అర్ధరాత్రి అవుతున్న సమయానికి.. భీకరంగా భైరవాట్టహాసం చేస్తూ ఒక భూతం ఆ చెట్టుకొమ్మలపై వాలింది.'అయ్య బాబోయ్! రావిచెట్టుపై బ్రహ్మరాక్షసులు ఉంటారని చెప్పుకొంటారు. దీని చేతిలో నా ప్రాణం ఇహనో ఇప్పుడో పోతుంది కాబోలు' అనుకున్నాను. అంతలో ఆ బ్రహ్మరాక్షసుడు చేస్తున్న ఘోషలో వేదనాదం ఉన్నట్లు నాకు అనిపించింది. నేను కూడా అంత్యసమయంలో వేదపఠనం చేయడం మంచిదనిపించింది. సుస్వరంగా సంహితను ఎలుగెత్తి చదవడం ప్రారంభించాను. చెట్టుమీద నుంచి అతను కూడా నాతో గొంతు కలిపాడు. అతను చెబుతున్న దానికి నేను వంత చెపుతూ ఇద్దరం జతగా చాలాసేపు వేదపఠనం సాగించాం.చివరికి అతను దిగివచ్చి.."ఎవడవురా నువ్వు? భయం లేకుండా నాతో సమంగా వేదం ఉచ్చరిస్తున్నావు?' అని గర్జించాడు.నేను వినయంగా లేచి నిలబడి రెండు చేతులూ జోడించాను."మహాత్మా! నన్ను గోనర్దీయుడు అంటారు. మా ఊరిలోనే కొంత విద్యాభ్యాసం చేశాను. ఆపై చదువులు చెప్పడానికి సరైన ఉపాధ్యాయుడు దొరకనందువల్ల నూతన విద్యాభిలాషతో అనేక దేశాలు తిరిగాను. చివరికి ఇక్కడికి ఉత్తరంగా పదియోజనాల దూరంలో ఉన్న ఒక గ్రామానికి చేరాను. అక్కడ ఒక బ్రాహ్మణుడు.. 'అబ్బాయీ! నువ్వు చిన్నవాడివైనా అనేక విద్యలలో పాండిత్యం సంపాదించావు. నీకు చదువు చెప్పగలవాడు ఈ గ్రామంలో లేడు. ఒక పనిచెయ్యి. ఇక్కడికి దక్షిణంగా పదియోజనాల దూరంలో ఒక రావిచెట్టు ఉంది. దానిపై ఒక బ్రహ్మరాక్షసుడు కాపురం ఉంటున్నాడు. అతనికి రాని విద్యలు లేవు. నీకు అతనే ఏవైనా కొత్తవిద్యలు ఉపదేశించగలడు' అని చెప్పాడు. ఆ మాట పట్టుకుని, నేను బయలుదేరాను" అని చెప్పి కొద్దిగా ఆపాను.బ్రహ్మరాక్షసుడు తలపంకిస్తూ నేను చెబుతున్న మాటలు శ్రద్ధగా ఆలకిస్తున్నాడు."దారిమధ్యలో మరో బ్రాహ్మణుడు కనిపించాడండీ. 'వెర్రివాడా! రాక్షసులు, పిశాచాలు ఎక్కడైనా విద్యలు నేర్పిస్తాయా? నువ్వు వెళ్తే నిన్ను నంజుకు తినేస్తాయి కానీ' అని బెదిరించాడండీ" అన్నాను.. నా మనసులో భయాన్ని బయటపెడుతూ. అందుకా బ్రహ్మరాక్షసుడు ఎంతగానో నొచ్చుకుంటూ.."అయ్యో నాయనా! ఇది నా ఇల్లు. నువ్వు అతిథిగా వచ్చావు. ఇంటికి అతిథిగా వచ్చినవాడు బాలుడైనా, వృద్ధుడైనా, తక్కువ కులంవాడైనా గౌరవించి తీరాలి. తగిన రీతిగా సత్కరించి తీరాలి. అందులోనూ నువ్వు చదివిన వేదస్వస్తితో నాలోని జాడ్యాలు వదిలిపోయాయి. నేను తరించినట్లుగా అనిపిస్తున్నది. నీకు అభయం ఇస్తున్నాను. నిన్నేమీ చేయను. నీ మనసులో మాట నిర్భయంగా చెప్పుకో" అన్నాడు.

**ఆ మాటతో.. 'బతికానురా భగవంతుడా!'అనుకున్నాను.**

"స్వామీ! ఇంతకూ మీకీ రాక్షసరూపం ఎలా వచ్చింది?" అని ధైర్యంగా ప్రశ్నించాను.అందుకతను తన వృత్తాంతం అంతా వివరంగా



చెప్పాడు.అతని పేరు దేవభూతి. యవ్వన దశలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. చిన్ననాడే పెళ్లయింది కానీ, భార్య రూపవతి కాదు. తాను చదువుకున్న చదువులన్నీ వ్యర్థం అవుతున్నాయని, తన శృంగారాభిలాష తీరడం లేదని దిగులు పట్టుకుంది. అంతలో పొరుగింటిలో ఒక కొత్త జంటవచ్చింది. పాడు బుద్ధి ఆ స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకునేలా చేసింది. తమ గుట్టు బయటపడే వేళకు ఆమె భర్తను చంపి, ఇద్దరూ కలిసి ఊరినుంచి లేచిపోవాలని ప్రయత్నించారు. దారిమధ్యలో దొంగలు అటకాయించారు. తనను చంపి, ఆమెను ఎత్తుకుపోయారు."బలవన్మరణానికి గురికావడం, పరదారా గమనం అనే రెండు పాపాలకు గానూ నేను మరుజన్మలో బ్రహ్మరాక్షసుడినయ్యాను" అని చెప్పాడతను. ఆ తరువాత.."ఇంతకూ నీ అభీష్టం ఏమిటో చెప్పు" అన్నాడు."నాకు కొత్త విద్యలు కావాలి" అన్నాను నేను."నువ్వేం చదువుకున్నావు?" అని గంభీరంగా ప్రశ్నించాడు దేవభూతి.నేను చదువుకున్న విద్యలన్నీ ఏకరువు పెట్టాను.అప్పుడతను గుండెలమీద చెయ్యి వేసుకుని.."ఇన్ని విద్యలు నేను కూడా నేర్వలేదు కదయ్యా! ఇంకా నీకు కొత్త చదువులెందుకు?" అన్నాడు. అంతలోనే ఏదో స్ఫురించినట్లు.."ఇలా చెయ్యి.. ఉభయతారకంగా ఉంటుంది" అంటూ నా చెవిలో ఏదో చెప్పి.. రావిచెట్టుమీద నుంచి ఎగిరి వెళ్లిపోయాడు. అతను చెప్పిన ప్రకారమే జయపురానికి వెళ్లాను. ఆ రాజు తన కోటముందు ఒక ప్రకటన పత్రం వేలాడదీశాడు.అందులో ఇలా ఉంది.. మా రాకుమారి మదయంతి భూతపీడ చేత బాధించబడుతున్నది. అదేమి భూతమో తెలియదు కానీ, బగళాముఖీ మంత్ర పారాయణుని పళ్లు రాలగొట్టింది. ఉగ్రభైరవ మంత్రోపాసకుని ఎముకలు విరగ్గొట్టింది. నారసింహ మంత్రోపాసకుడి రక్తం కళ్ల జూసింది. తన ఎదుట జ్వాలానృసింహ మంత్రాన్ని ఉచ్చరించిన వాడి బ్రహ్మరంధ్రం బద్దలయ్యేలా గుద్దింది.

# దేవర ప్రీరిలీజ్ ఈవెంట్ రద్దు.. నిరాశతో వెనుదిగిన ఎన్టీఆర్ అభిమానులు..!

జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న మూవీ దేవర. రెండు భాగాలుగా ఈ మూవీ తెరకెక్కనున్నది. తొలిపార్ట్ ఈ నెల 27న విడుదల కానున్నది. ఈ క్రమంలో మూవీ మేకర్స్ ఆదివారం హైదరాబాద్ హైఐసీసీలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే, ప్రి రిలీజ్ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పరిమితికి మంచి అభిమానులు రావడంతో తోపులాట చోటు చేసుకున్నది. ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన వేదిక ఏమాత్రం సరిపోలేదు. ఒక్కసారిగా అభిమానులంతా లోపలికి వెళ్లేందుకు ఎగబడ్డారు. ఆరుబయటే వేలాది మంది అభిమానులు ఉండిపోయారు. మరో వైపు లోపల కార్యక్రమానికి వచ్చిన అతిథులు సైతం కూర్చునేందుకు వీలు లేకుండాపోయింది. పలువురు అభిమానులు ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫర్నీచర్, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి.. అభిమానులను బయటకు పంపించి వేశారు. అభిమానులను అదుపు చేయడం అసాధ్యమని భావించడంతో పోలీసులు హొటల్ నిర్వాహకులు, పోలీసులు ఈవెంట్‌ని క్యాన్సిల్ చేయాలని నిర్ణయించారు. తమ అభిమాన నటీనటులను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు నిరాశతో వెనుదిరిగారు. సరైన ఏర్పాట్లు, వసతులు కల్పించకపోవడంపై పలువురు అభిమానులు మేకర్స్‌పై మండిపడుతున్నారు. వాస్తవానికి మేకర్స్ ఈవెంట్ నిర్వహించే విషయంపై చర్చించినట్లు సమాచారం. మేకర్స్ ప్రయత్నాలు మాత్రం విఫలమయ్యాయి. అయితే, వేదిక వద్దకు చిత్రబృందం రాక ముందే పరిస్థితి ఇలా ఉంటే.. వస్తే కంట్రోల్ చేసే పరిస్థితి ఉండదని.. ఈ విషయంలో ఆలోచన చేసుకోవాలని మేకర్స్‌కు పోలీసులు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. దాంతో ఏం చేసేది లేక క్యాన్సిల్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.



# ఓటీటీలోకి 'బాలు గాని టాకీస్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




# డ్యాన్సుల్లో చిరంజీవి అరుదైన ఫీట్.. తొలి యాక్టర్‌గా గిన్నీస్ రికార్డ్


**- నాలుగు దశాబ్దాలకుపైగా తెలుగుతోపా**

నాలుగు దశాబ్దాలకుపైగా తెలుగుతోపాటు భారతీయ ప్రేక్షకులను అలరిస్తూ ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్నాడు చిరంజీవి సినీ కెరీర్‌లో మెగాస్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకోవడంతోపాటు ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నాడు. తాజాగా చిరంజీవి ఖాతాలో మరో మణిమకుటం చేరిపోయింది. చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నాడు.



# రవితేజ ఫస్ట్ లుక్, టైటిల్ అనౌన్స్‌మెంట్ అప్పుడే..!





ధమాకా సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది టాలీవుడ్ క్రేజీ కాంబో రవితేజ , శ్రీలీల ఈ ఇద్దరి కలయికలో రవితేజ బెంచ్ మార్క్ ప్రాజెక్ట్ రవితేజ 75 (75) వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా షురూ అయింది. కాగా చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి.తాజా టాక్ ప్రకారం ఆర్‌టీ 75 టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ దసరా సందర్భంగా ఉండబోతుందట. అంతేకాదు ఇందులో రవితేజ మరోసారి పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. లేటెస్ట్ వార్తల ప్రకారం ఈ ప్రాజెక్ట్ షూటింగ్ 40 శాతం పూర్తవగా.. నెక్ట్స్ షెడ్యూల్ అక్టోబర్ మొదటివారంలో షురూ కానుందని తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ మూడు వారాలపాటు కొనసాగనుందట. ఈ చిత్రంలో రవితేజ ఆర్‌పీఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్) ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడని ఫిలింనగర్ సర్కిల్ టాక్.ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. 2025లో సంక్రాంతి కానుకగా ఈ సినిమా రానున్నట్టు వార్తలు తెరపైకి వస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఆర్‌టీ75లో రవితేజ పాత్ర ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశారు మేకర్స్.రవితేజ ఖాకీ అవతార్‌లో కనిపించిన విక్రమార్కుడు, క్రాక్ సినిమాలు కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచాయని తెలిసిందే. ఇప్పుడు మరోసారి పోలీసాఫీసర్‌గా కనిపించనుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.



# 'కుర్చీమడతపెట్టి' సాంగ్‌కు డ్యాన్స్

**- మృణాల్ ఠాకూర్.. వీడియో**

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గుంటూరు కారం ఈ సినిమాలోని 'కుర్చీ మడతపెట్టి' పాట ఎంత ఫేమస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మొగించింది ఈ పాట. ఇప్పటికే ఈ పాటకు కోలీవుడ్‌తో పాటు మాలీవుడ్ సెలబ్రిటీలు స్టెప్పులు వేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాటకు టాలీవుడ్ భామ సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ డ్యాన్స్ చేసింది.రీసెంట్‌గా ఓ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మృణాల్ ఠాకూర్ 'కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు స్టెప్పులేసింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సినిమాల విషయానికి వస్తే.. ప్రభాస్ కల్కి సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించిన ఈ భామ ప్రస్తుతం వరుసగా బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హొనా హై, సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాలతో పాటు తుమ్ హి హొ సినిమాలతో ఈ భామ బిజీగా గడుపుతుంది.



# టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న డేవిడ్ వార్నర్.. ఏ సినిమానో తెలుసా.?

ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ గురించి తెలుగు వారికి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును 2016లో విజేతగా నిలపడమే కాకుండా తెలుగువారి హృదయాల్లో చోటు సంపాదించుకున్నాడు. ఇక కరోనా లాక్‌డౌన్ టైంలో టాలీవుడ్ మూవీస్ నుంచి డేవిడ్ భాయ్ చేసిన రీల్స్, టిక్ టాక్ వీడియోలు ఫుల్ వైరల్‌గా మారాయి. దీంతో అప్పట్లో డేవిడ్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వమని ఫ్యాన్స్ కూడా కోరుకున్నారు. ఇక రీసెంట్‌గా దర్శక దిగ్గజం రాజమౌళితో క్రెడ్ యాడ్ చేసి నవ్వులు పూయించాడు. ఇదిలావుంటే తాజాగా డేవిడ్ వార్నర్ ఒక టాలీవుడ్ సినిమా చేస్తున్నట్లు సమాచారం అందింది. రీసెంట్‌గా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పుష్పలో నేను నటించట్లేదు కానీ ఒక తెలుగు సినిమా అయితే నేను చేస్తున్నా అంటూ చెప్పుకోచ్చాడు.

